ప్రజాశక్తి

గురువారం 10 అక్టోబర్ 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

సిండికేట్‌లదే రాజ్యం

- మద్యం దుకాణాలకు అనూహ్యంగా దరఖాస్తులు
- గుంటూరులో 2944, పల్నాడు 1635
- రేపటి వరకు గడువు పెంపు
- 14న లాటరీతో దుకాణాల కేటాయింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో మద్యం దుకాణాలకు చేస్తున్న దరఖాస్తుల్లో సిండికేట్ల హవా కొనసాగుతోంది. సిండికేట్ల ప్రభావం పెరిగిందన్న అంశం ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో వెంటనే దరఖాస్తులు చేసేందుకు గడువును శుక్రవారం వరకు పెంచారు. తొలుత ఈనెల 9వ తేదీ చివరి తేదీగా ప్రకటించారు. తరువాత జరిగిన పరిణామాలను పరిశీలించిన ప్రభుత్వం గడువును పెంచడం ద్వారా సిండికేట్లకు ఇబ్బందిగా మారిందని చెబుతున్నా ఇదంతా మ్యాచ్ ఫిక్సింగ్‌లో భాగమేనని మరికొందరు సీనియర్ వ్యాపారులు వ్యాఖ్యానిస్తున్నారు.

మద్యం విక్రయాలు ఎక్కువగా జరిగే పల్నాడు జిల్లాలో దరఖాస్తులు తక్కువగా వచ్చాయి. పల్నాడు జిల్లాలో మొత్తం 129 దుకాణాలు ఉండగా ఇప్పటి వరకు 1635 దరఖాస్తులు వచ్చాయి. ప్రధానంగా కొన్ని నియోజకవర్గాల్లో సిండికేట్ల ప్రభావం ఎక్కువగా ఉండటం వల్ల దరఖాస్తులు తక్కువగా వచ్చాయని అంచనా వేస్తున్నాయి. ఇప్పటివరకు సగటున ఒక్కో దుకాణానికి సగటున 13 దరఖాస్తులు వచ్చాయని అధికార వర్గాలు తెలిపాయి. అయితే అత్యధిక డిమాండ్ కలిగిన

దాచేపల్లి, నడికుడి, గురజాల, పిడుగురాళ్ల, నరసరావుపేట, చిలకలూరిపేట, తదితర ప్రాంతాల్లో ఒక్కో దుకాణానికి సగటున 20 నుంచి 30 దరఖాస్తులు వచ్చాయి. పట్టణ ప్రాంతాలు అధికంగా ఉన్న గుంటూరు జిల్లాలో 127 దుకాణాలకు గాను బుధవారం రాత్రి 9.30 గంటలకు 2944 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దుకాణానికి సగటున 24 దరఖాస్తులు రాగా ▶ 2లో

బుధవారం రాత్రి 10 గంటల వరకు వచ్చిన దరఖాస్తులు :

గుంటూరు జిల్లా మొత్తం దుకాణాలు : 127

ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు : 2944

పల్నాడు జిల్లా మొత్తం దుకాణాలు : 129

ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు 1635

గుంటూరుకు 100 పడకల ఇఎస్ఐ ఆస్పత్రి మంజూరు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులో ఇఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి కేంద్ర కార్మిక శాఖ పచ్చజెండా ఊపింది. 100 ఆస్పత్రి నిర్మాణానికి ఇఎస్ఐ జనరల్ బాడీ సమావేశంలో కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయ నిర్ణయం తీసుకున్నారు. గుంటూరులో ఇఎస్ఐ ఆసుపత్రి కోసం కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గతంలో కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకోసం భూసేకరణకు కూడా అనుమతిచ్చారు. గుంటూరు జిల్లాలోని మిర్చి యార్డ్, స్పిన్నింగ్ మిల్స్, కోకాకోల కంపెనీ తదితర పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు ఈ ఆస్పత్రి ఎంతో ఉపయోగపడుతుందని పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. ప్రస్తుతం గుంటూరులో ఇఎస్ఐ డిస్పెన్సరీ మాత్రమే ఉండడంతో వైద్య అవసరాల కోసం విజయవాడ వెళ్లాల్సి వస్తోంది. గుంటూరులోనే 100 పడకలతో ఆస్పత్రి నిర్మిస్తే ఇక్కడే ఇన్‌పేషెంట్ వార్డులు కూడా నెలకొల్పవచ్చని మంత్రి తెలిపారు. జిల్లాలో దాదాపు 50 వేల మంది కార్మికులకు ఈ ఆస్పత్రి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.

ఫాం-18 ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు, యుటిఎఫ్, సిఐటియు నాయకులు

పట్టభద్రులు ఓటు నమోదు చేసుకోవాలి

- ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు
- యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యాలయంలో నమోదు కేంద్రం ప్రారంభం

వార్త మెయిన్ పేజీలో

తగ్గింపు ధరలపై వంటనూనెల విక్రయాలు

ప్రజాశక్తి-గుంటూరు

రైతు బజార్లలో, హోల్‌సేల్ వంటనూనెల దుకాణాలలో తగ్గింపు ధరలపై బుధవారం నుండి వంటనూనెలు విక్రయిస్తున్నట్లు జిల్లా జెసి ఎ.భార్గవ తేజ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వంట నూనెల దిగుమతిపై కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం పెంచిన కారణంగా నూనెల ధరలు కిలోకు రూ.12 నుండి రూ.16 వరకూ పెరిగాయని, బహిరంగ మార్కెట్‌లో రుచి గోల్డ్ పామాయిల్ లీటర్ ప్యాకెట్ రూ.135లు, ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.140 వరకూ విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయిల్ మిలర్ల అసోసియేషన్‌తో సమావేశం చర్చించిన మీదట రుచి గోల్డ్ పామాయిల్ లీటర్ రూ.120, ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.130 చొప్పున విక్రయానికి వారు అంగీకరించారని తెలిపారు. గుంటూరు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని రైతు బజారులో, చుట్టుగుంట రైతు బజారులో, బండ్లబజారులోని వంట నూనెల దుకాణాలలో తగ్గింపు రేట్లకు విక్రయిస్తారని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

20 నుండి ఎఎన్‌యులో కాశ్మీర్ యూత్ ఎక్ఛేంజ్ కార్యక్రమం

ఆరు జిల్లాల నుండి హాజరుకానున్న 132 మంది యువకులు - ఏర్పాట్లపై జెసి సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈనెల 20వ తేది నుండి 25 వరకు జరిగే కాశ్మీర్ యూత్ ఎక్స్ఛేంజ్ కార్యక్రమం ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని నెహ్రూ యువకేంద్ర అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ ఎ.భార్గవ్‌తేజ ఆదేశించారు. ఏర్పాట్లపై అధికారులతో కలెక్టరేట్‌లో బుధవారం సమీక్షించారు. భారత ప్రభుత్వం, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువకేంద్ర, గుంటూరు ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 5 రోజుల పాటు

ఎఎన్‌యులో జరిగే కార్యక్రమంలో కాశ్మీర్‌లోని 6 జిల్లాల నుంచి 132 మంది యువత పాల్గొంటారన్నారు. వీరికి ఆచార్య నాగార్జున యూనివర్శిటీలో బస ఏర్పాట్లు చేయాలన్నారు. మొదటి రోజు నుండి కార్యక్రమం పూర్తయ్యే వరకు వారికి రక్షణ కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖాధికారులను ఆదేశించారు. సమీక్షలో గుంటూరు నెహ్రూ యువ కేంద్ర జిల్లా అధికారి కిరణ్మయిదేవిరెడ్డి, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ కె.విజయలక్ష్మి, జిల్లా పంచాయతి ఆఫీసర్ బి.వి.ఎన్.సాయికుమార్, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, డిప్యూటీ కమిషనర్ అఫ్ ట్రాన్స్పోర్ట్ కె.శ్రీహరి, జిల్లా టూరిజం అధికారి ఎ.పి.శ్రీరమ్య, జిల్లా క్షేత్ర ప్రచార అధికారి రమేష్ చంద్ర, ఐఅండ్‌పిఆర్ డిప్యూటీ డైరెక్టర్ అబ్దుల్ రఫీక్ పాల్గొన్నారు.

పురుగు మందు తాగి కౌలురైతు ఆత్మహత్య

ప్రజాశక్తి అచ్చంపేట

అప్పుల బాధ తాళలేక మండలంలోని తాళ్లచెరువు గ్రామానికి చెందిన రైతు తుమ్మ చిన్నపరెడ్డి (51) బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. గ్రామానికి చెందిన చిన్నపరెడ్డికి రెండెకరాల సొంతపొలం ఉండగా మరో మూడెకరాలు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేస్తున్నాడు. వ్యవసాయంతోపాటు ఇంటి ▶ 2లో

పటిష్ట బందోబస్తు నడుమ ప్రశాంతంగా జమ్మలమడక కొలుపులు

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య జమ్మలమడకలో బుధవారం ముత్యాలమ్మ కొలుపులు జరిగాయి. గ్రామంలో రెండేళ్లకోసారి ఈ కొలుపులు జరుపుతారు. గతంలో అనేక గొడవులు జరిగి, పోలీసు కాల్పులకు దారితీయడంతో ఇప్పుడు పోలీసుల పహారా మధ్య కొలుపులు ప్రశాంతగా జరిగాయి. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ జాతరలో నాలుగవ రోజు రేణుక ఎల్లమ్మ యుద్ధం ఘట్టం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని చూడ్డానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇద్దరు సిఐలు, ఐదుగురు ఎస్సైలు, 40 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

డిఎంకు ఎస్‌డబ్ల్యూఎఫ్ సత్కారం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

స్థానిక ఆర్‌టిసి డిపో మేనేజర్ ఎస్.రాంబాబును ఎస్‌డబ్ల్యూఎఫ్ నూతన అధ్యక్ష కార్యదర్శులు వి.యోహాన్, టిపిఆర్ కుమార్, సభ్యులు బుధవారం కలిసి సత్కరించారు. వీరికి మేనేజర్ శుభాకాంక్షలు తెలిపి అందరం సమన్వయం చేసుకుంటూ డిపోను అభివృద్ధి పథంలో నడుపుదామన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిప్రసాద్, డిపో నాయకులు పాల్గొన్నారు.

రోడ్లపై నిలిపిన వాహనాలకు జరిమానా

ప్రజాశక్తి- మాచర్ల

ప్రధాన రహదారిపై వాహనాలు నిలిపితే జరిమానా తప్పదని పట్టణ ఎస్ఐ సంధ్యారాణి హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా రోడ్డుపై నిలిపిన వాహనాలకు ఎస్ఐ సంధ్యారాణి జరిమాన విధించారు. రోడ్డుపై వాహనాలు నిలపటం వలన ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడుతోందని అన్నారు. రోడ్డు మార్జిన్ దిగువున వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.

గ్రీన్ మాచర్లకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

ప్రజాశక్తి- మాచర్ల

గుడ్ మార్నింగ్ మాచర్ల కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు పారిశధ్యం, తాగునీరు, డ్రెయినేజీ పనులు, పంపు హౌస్‌ను తనిఖీ చేశారు. పారిశుధ్య కార్మికులకు, సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. క్లీన్ మాచర్ల గ్రీన్ మాచర్లగా తీర్చిదిద్దటానికి అందరూ కృషి చేయాలన్నారు. కమిషనర్ వేణుబాబు, శానిటరీ ఇఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎవరెస్ట్ అధిరోహణకు ఎస్ఆర్ఎం విద్యార్థులు సిద్ధం

యాత్రను నేడు వర్సిటీలో ప్రారంభించనున్న హోం మంత్రి అనిత

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ విద్యార్థులు మరో సాహసోపేత యాత్రకు శ్రీకారం చుట్టారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు వీరు సన్నద్ధమయ్యారు. వీరితో పాటు పలువురు అధ్యాపకులు సైతం యాత్రలో పాల్గొంటున్నారు. గురువారం ఉదయం 9 గంటలకు యూనివర్సిటీ ఆవరణలో ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్రను రాష్ట్ర హోం శాఖా మంత్రి వంగలపూడి అనిత ప్రారంభించనున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి తొలిసారి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు బయలుదేరిన యూనివర్సిటీగా ఎస్ఆర్ఎం గుర్తింపు పొందుతుంది. యూనివర్సిటీలోని ఎంటర్ప్రెన్యూర్ అండ్ ఇన్నోవేషన్ విభాగం ఆధ్వర్యంలో యాత్రకు ఏర్పాట్లు జరిగాయి.

మొత్తం 18 మంది

ఎవరెస్ట్ బేస్ క్యాంప్ యాత్రకు యూనివర్సిటీ నుంచి మొత్తం 18 మంది బయలుదేరుతున్నారు. నాలుగుల నెలల కిందటే వీరిని ఎంపిక చేసి అధిరోహణకు అవసరమైన శిక్షణిచ్చారు. నేపాల్ ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు అవసరమైన అనుమతులు తీసుకున్నారు. ప్రతి రోజూ 5 నుంచి 8 కిలోమీటర్లు నడిచే సామర్థ్యాన్ని యాత్రలో పాల్గొనే వారికి పెంచారు. కొండపల్లి, నిడమర్రు, మంగళగిరి వంటి కొండలను తక్కువ వ్యవధిలో ప్రయాస లేకుండా ఎక్కడం నేర్పారు. తక్కువ ఉష్ణోగ్రతలున్న మంచు కొండల్లో శ్వాస సంబంధమైన ఇబ్బందులు తలెత్తకుండా వైద్యుల సలహాలను తీసుకున్నారు. యాత్రలో పాల్గొంటున్న విద్యార్థులకు ముందస్తు వైద్య పరీక్షలు జరిపించారు. మంచుకొండల్లో సులభంగా ఎక్కేందుకు దోహదపడే హైకింగ్ షఉస్, హైకింగ్ పోల్‌ను సమకూర్చుకున్నారు. ఎవరెస్ట్ బేస్ క్యాంప్ను చేరుకునే క్రమంలో విద్యార్థులు మొత్తం 134 కిలోమీటర్ల మేర నడవాల్సి ఉంటుంది. 5600 మీటర్ల ఎత్తును అధిరోహించాల్సి ఉంటుంది.

యాత్రకు ఎంపికైన విద్యార్థులు

15 లోగా కంప్యూటరీకరణ పూర్తవ్వాలి

ప్రాథమిక సహకార సంఘాలపై సమీక్షలో పల్నాడు కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలోని సహకార సంఘాల కంప్యూటరీకరణను ఈనెల 15లోగా పూర్తి చేయాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. జిల్లా కేంద్రమైన నసరావుపేటలోని కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ కారుమంచి, బొల్లాపల్లి సహకార సంఘాలకు మంజూరైన పెట్రోలు బంకులు వెంటనే ప్రారంభించేలా చూడాలన్నారు. నాదెండ్ల సహకార సంఘం నిర్వహిస్తున్న ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్రాల్లో తక్కువ ధరకు ఔషధాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించి అమ్మకాలు పెంచాలన్నారు. ఈపూరు, నరుకుళ్లపాడు, శావల్యాపురం, కారుమంచి జన ఔషధీ కేంద్రాలను ప్రారంభించాలన్నారు. రానున్న 5 ఏళ్లలో సహకార సంఘాల నేతృత్వంలోని శీతల గిడ్డంగుల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేయాలని చెప్పారు. ఇప్పటికే నిర్వహిస్తున్న బహుళ ప్రయోజన గిడ్డంగులను అద్దెకిచ్చే విషయంలో ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. సమీక్షలో జిల్లా సహకార అధికారి ఎం.వెంకట రమణ, జీడీసీసీ బ్యాంకు జీఎం అజయ్ కిషోర్, నాబార్డ్ డిడిఎం శరత్, జిల్లా మత్స్య శాఖాధికారి సంజీవరావు, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి కాంతారావు, పంచాయతీ రాజ్ శాఖ ఏఓ జయకృష్ణ, సహకార అధికారులు శ్రీనివాసరావు, నాగశ్రీనివాస్ పాల్గొన్నారు.

సిండి'కేట్'లదే రాజ్యం

(మొదటి పేజీ తరువాయి)

గుంటూరు, పెదకాకాని, ప్రత్తిపాడు, తాడికొండ, తాడేపల్లి, మంగళగిరి, మేడికొండూరు తదితర ప్రాంతాలకు ఒక్కో దుకాణానికి సగటున 50 దరఖాస్తులు అందాయని సమాచారం. రాబోయే మూడు రోజుల్లో మరో వెయ్యి దరఖాస్తులు వచ్చే అవకాశం ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. జిల్లాలో దుకాణాలను కైవసం చేసుకునేందుకు వ్యాపారులు భారీగా పోటీ పడుతున్నారు.

శుక్రవారం రాత్రి 7 గంటల వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. ఈనెల 14న దుకాణాల కేటాయింపునకు లాటరీ తీస్తారు. ప్రకటించిన అన్ని దుకాణాలకు దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. మొత్తం 14 నియోజకవర్గాల పరిధిలో టిడిపి ప్రజా ప్రతినిధుల అనుచరులే ఎక్కువగా దరఖాస్తులు చేసినట్టు తెలిసింది. రెండు జిల్లాల పరిధిలో 256 మద్యం దుకాణాలకు 2 సంవత్సరాల పరిమితి మేరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తుల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది.ప్రతి దుకాణానికి దరఖాస్తు ఫీజు రూ.2 లక్షలుగా నిర్ణయించారు. రెండు జిల్లాల పరిధిలో 4579 దరఖాస్తులు రావడం వల్ల దాదాపు రూ.91.58 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిసింది.

పురుగు మందు తాగి కౌలురైతు ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

ఖర్చులకూ అప్పులు చేశాడు. వ్యవసాయంలో వరుసగా నష్టాలు వస్తుండడంతో రూ.30 లక్షల వరకూ అప్పులయ్యాయి. వీటిని చెల్లించాలనే ఒత్తిడి పెరగడంతో తీవ్ర మనస్థాపానికి గురైన చిన్నపరెడ్డి బుధవారం తన పొలానికి వెళ్లి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య జ్యోత్స్న, ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమారుల్లో ఒకరు కెనడా, మరొకరు హైదరాబాద్‌లో ఉంటున్నారు. ఆత్మహత్యపై సమాచారం అందుకున్న సిఐ వెంకటప్రసాద్, విఆర్ఒ బాల నాయక్ ఘటనా స్థలిని పరిశీలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

మూడేళ్లలో ఇంటింటికీ తాగునీరు

సుగాలీ మహిళలకు చీరల పంపిణీలో ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

దసరా సందర్భంగా పట్టణ శివారులోని అతిథి గృహం వద్ద సుగాలీ మహిళలకు శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదార్లకు గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని వారం రోజుల్లో మొదలుపెడతామని, ప్రత్యేకంగా గ్రాంట్లు తీసుకొచ్చి కొత్త రహదారులు కూడా వేస్తామని చెప్పారు. పేదలకు ఇళ్ల ఇస్తామని, ఇల్లు కట్టుకోవడానికి ఒక్కో పేదవాడికి రూ.4 లక్షలు అందిస్తామని అన్నారు. ఇంటి స్థలం లేనివారికి ఎన్టీఆర్ కాలనీలు వేసి 3 సెంట్ల స్థలాలు ఇస్తామన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను కలిశానని, తప్పకుండా నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ఇంటింటికీ తాగునీటి హామీపై చంద్రబాబు, లోకేష్‌తో చర్చించానని, త్వరలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌ను కలుస్తానని తెలిపారు. మూడేళ్లలో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ వేసి తాగునీరు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నాగశ్రీను రాయల్, ఉమ్మడి జిల్లాల జనసేన కన్వీనర్ ఎన్.శ్రీనివాసరావు, టిడిపి నాయకులు హనుమాన్ నాయక్, పి.నాగేశ్వరరావు, కోట నాయక్, పీవీ సురేష్‌బాబు, పత్తి పూర్ణచంద్రరావు పాల్గొన్నారు.

రీసర్వేలో అన్యాయంపై 16 నెలలుగా వేడుకోలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : రీ సర్వేలో జరిగిన అవకతవకలు సరి చేయాలని 16 నెలలుగా తిరుగుతున్నా రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని నరసరావుపేట పట్టణం ఇస్లాంపేటకు చెందిన షేక్ కరిముల్లా బుధవారం సెల్ఫీ వీడియో విడుదల చేశారు. నరసరావుపేట మండలం కేసనపల్లి గ్రామ పరిధిలో 166/సి2డి లో వారసత్వంగా వచ్చిన 51 సెంట్ల భూమిని మరొకరి పేరుతో రెవెన్యూ అధికారులు వెబ్ ల్యాండ్‌లో నమోదు చేశారని, మరొకరి పేరుమీద ఉన్న 36 సెంట్ల భూమిని తన పేరుతో రికార్డుల్లో నమోదు చేశారని ఆరోపించారు. దీనిపై గ్రీవెన్స్‌లో రెండుసార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. రెవెన్యూ ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని వేడుకున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మల్లెల చిన్నప్ప

మహిళల రక్షణ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహిళలు అన్ని రంగాల్లోనూ పురుషులకు దీటుగా రాణిస్తున్నా వివక్షతకు గురవుతూనే ఉన్నారని దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డిబిఆర్‌సి) రీజనల్ కో-ఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప అన్నారు. నరసరావుపేట పట్టణం చంద్రబాబునాయుడు కాలనీలో ఎస్సీ, ఎస్టీ మహిళల రక్షణ చట్టంపై పట్టణ కో-ఆర్డినేటర్ తోకల సాంబయ్య అధ్యక్షతన బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. చిన్నప్ప మాట్లాడుతూ మహిళలపై దాడుల కేసుల్లో దోషులకు కఠిన శిక్షణ అమలు ద్వారా నేరాలను కొంత అడ్డుకోవచ్చన్నారు. దళిత బాల్య వివాహాలు వల్ల అనర్థాలను వివరించారు. మెప్మా జిల్లా అధికారి సుబ్బారావు, మహిళా పోలీస్ అబిదాబి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిలో ఉపాధి హామీ ప్రధాన పాత్ర

ప్రజాశక్తి - అమరావతి : గ్రామాల అభివృద్ధిలో ఉపాధి హామీ నిధులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షులు, అమరావతి ఎంపిపి మేకల హనుమంతరావు అన్నారు. ఉపాధి హామీ పనులపై స్థానిక ఎంపిడిఒ కార్యాలయం వద్ద బుధవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఎంపిపి మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా కోట్లాదిమంది గ్రామీణ ప్రజలు పనులు పొందుతున్నారని చెప్పారు. మండలంలో పనులన్నీ అవకతవకల్లేకుండా జరిగినట్లు సిబ్బంది తనిఖీల్లో తేలిందని చెప్పారు. డ్వామా పీడీ బూసిరెడ్డి, ఎంపిడిఒ టి.పార్వతి, ఎస్ఆర్‌టి రాజు, ఎపిఒ సుధారాణి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహన చోరీ కేసుల్లో ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ద్విచక్ర వాహనాలు మరియు ఆటోలు దొంగతనం చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి ఏడు ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు స్వాధీనపరుచుకున్నట్లు పట్టణ సిఐ వెంకటరావు తెలియజేశారు. బుధవారం పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణానికి చెందిన కొండపల్లి ఆంజనేయులు, వేముల హనుమంతు మరియు కారంపూడి మండలం గాని చెందిన పెల్లూరు ఆంజనేయులు మరియు మరొక వ్యక్తి కలిసి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో వాహనాలు చోరీలకు పాల్పడు తున్నారని తెలిపారు. పిడుగురాళ్ల పట్టణంలో ఆటో పోయిందని వచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులో తీసుకొని విచారణ చేయగా వారు గతంలో దొంగలించిన వాహనాలు వివరాలు కూడా తెలుసుకొని స్వాధీనపరచుకున్నట్లు తెలియజేశారు. పట్టుబడిన సొత్తు విలువ ఎనిమిది లక్షల రూపాయలు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ దొంగతనాలలో మరొక వ్యక్తి కూడా ఉన్నాడని ప్రస్తుతం అతను పరారీలో ఉన్నాడని అతన్ని కూడా పట్టుకొని అరెస్టు చేస్తామని ఆయన తెలియజేశారు. వాహనదారులు అప్రమ త్తంగా ఉండాలని రాత్రి సమయంలో వాహ నాలకు సెంట్రల్ లాక్ సిస్టములు, గొలుసులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దసరా పండుగ సందర్భంగా ఊర్లకు వెళ్తున్న వారు పోలీస్ స్టేషన్‌లో ముందుగా సమాచారం ఇస్తే వారి గృహాలపై పోలీసు నిఘా ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఎస్ఐ నాగరాజు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి కోసం దిగి మృత్యువాత

ప్రజాశక్తి - నకరికల్లు

మండలంలోని గుంటూరు బ్రాంచ్ కెనాల్ వద్ద డెక్కన్ సిమెంటు హైడ్రాల్ పవర్ ప్లాంట్ వద్ద ఒక వ్యక్తి మృతదేహం బుధవారం లభ్యం అయింది. ఎస్ఐ చల్లా సురేష్ తెలిపిన వివరాల ప్రకారం దుర్గి మండలం అడిగొప్పల గ్రామానికి చెందిన బచ్చు వెంకటేశ్వర్లు (48) గత రెండు సంవత్సరాల నుంచి వినుకొండ లో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఈనెల 6వ తేదీన అడిగొప్పల గ్రామంలో నిదానంపాటి అమ్మవారికి గుడికి వెళ్లొచ్చే క్రమంలో నాగార్జునసాగర్ కాలవలో మంచినీళ్ల తాగుదామని దిగాడు. ప్రమాదవశాత్తు కాలుజారి పడినట్లు తెలిపారు. మృతుని అన్న బచ్చు సుబ్బారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. మృతునికి కుమారుడు, కుమార్తె ఉన్నారు.

లాటరీ టికెట్ల విక్రయదారులు అరెస్టు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

లాటరీ టిక్కెట్లు అమ్ముతున్న ఐదుగురిని పోలీసులు అరెస్టు చేశారు.సత్తెనపల్లి రైల్వే స్టేషన్ రోడ్డులో వున్న గుర్రం జాషువా విగ్రహం సమీపంలో నిషేధించబడిన లాటరీ టికెట్లు అమ్ముతున్న నేరస్థులను పట్టణ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ ఎం హనుమంతరావు వివరాలు వెల్లడించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము నిషేధించిన తంగం, నల్లనేరం అను పేర్లు గల లాటరీ టికెట్లు అమ్ముతూ అమాయకులను మోసం చేస్తున్నారని తెలిపారు. పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ముద్దాయిలను వలపన్ని పట్టుకున్నామని పేర్కొన్నారు. సత్తెనపల్లి 6వార్డు గుంటూరు మేస్త్రీ బజారుకు చెందిన గంటా నారాయణరెడ్డి సత్తెనపల్లి, కంబాలబావి ప్రాంతానికి చెందిన షేక్ కరిముల్లా ఉరఫ్ నన్నే కరీమ్, పెద్ద మసీదు ప్రాంతానికి చెందిన షేక్ సిలార్, సుధాకర్ హాస్పిటల్ సమీపంలో ఉన్న మరడ శ్రీనివాసరావు, వడ్డెర కాలనీకి చెందిన ఒంటిపులి శ్రీను లను అరెస్టు చేసినట్లు తెలిపారు.ముద్దాయిలను కోర్టులో హాజరు పరిచినట్లు చెప్పారు. నిషేధిత లాటరీ టికెట్లు అమ్మితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పట్టణ సిఐ బి.బ్రహ్మయ్య, ఎస్ఐ సంధ్యారాణి తదితరులు ఉన్నారు.

ఓవరాల్ ఛాంప్ ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ అండ్ సైన్స్ జట్టు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో మూడు రోజులుగా జరుగుతున్న ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు బుధవారం సాయంత్రం ఘనంగా ముగిశాయి. ఎస్ఆర్ఎం వర్సిటీలోని ఇంటర్ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ సైన్స్ జట్టు విజేతగా నిలిచి ఓవరాల్ రోలింగ్ ట్రోఫీని కైవసం చేసుకుంది. బుధవార సాయంత్రం ఆడిటోరియంలో విజేతలకు ట్రోఫీలు, మెడల్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ప్రఖ్యాత ఫిట్నెస్ ఇన్ఫ్లుయెన్సర్ నవీన్ చారి ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు ట్రోఫీలను అందజేశారు. వర్సిటీ పరిధిలోని స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్, స్కూల్ ఆఫ్ లిబరల్ ఆర్ట్స్ కు చెందిన 2247 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, డీన్లు డాక్టర్ సీవీ టామి, డాక్టర్ విష్ణుపథ్, సీఎల్ఎం డైరెక్టర్ అనూప్ సింగ్ సూర్యవంశి, పంకజ్ బల్వేరియాలు విజేతలకు మెడల్స్ ప్రదానం చేశారు.

పార్టీలకు పాఠాలు నేర్పిన ఎగ్జిట్ పోల్స్

ప్రజాశక్తి-గుంటూరు

పార్టీల నుంచి ఎగ్జిపోల్స్ నిర్వాహకుల వరకూ ప్రతి ఒక్కరికీ హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాలు పాఠాలు నేర్పాయని వక్తలు పేర్కొన్నారు. ఏ ఎన్నిక చిన్నదీ కాదనీ, ప్రతిదీ కీలకమేనని, అతివిశ్వాసం పనికిరాదన్నారు. హర్యానా, జమ్మూకాశ్మీర్ ఎన్నికల ఫలితాలపై అవగాహన ఆధ్వర్యంలో స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించిన విశ్లేషణలో మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ హర్యానా, జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో అంచనాలు, ఆశాభావాలు తల్లకిందుల య్యాయన్నారు. పోటాపోటీతో హంగ్ అవుతుందని బిజెపి ఆశపడ్డ జమ్మూకాశ్మీర్‌లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ కూటమి గెలిచిందన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌దే విజయం అని ఎగ్జిట్‌పోల్స్ కోడై కూసినా బిజెపి విజయం సాధించిందన్నారు. ఆత్మవిశ్వాసం, కుమ్ములాటలతో హర్యానాలో విజయాన్ని కాంగ్రెస్ చేజార్చుకుందన్నారు. జమ్మూ కాశ్మీర్‌కు స్వయం ప్రతి పత్తినిచ్చే చారిత్రాత్మక 370 అధికరణాన్ని రద్దు చేసి కాశ్మీర్ ప్రజలను, నేతలను నిర్బంధించినందుకు తగిన ఫలితాన్ని బిజెపి అనుభవించిందన్నారు. విశ్లేషకులు గూడవల్లి నాగేశ్వరరావు ప్రసంగించారు. విశ్లేషణలో విద్యావేత్త సింగరయ్య, మల్లేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE V ADDL.DIST.JUDGE::GUNTUR
M.V.O.P.No:1205/ 2022

Between:
Jampani Samba Siva Rao & Others ..... Petitioners
And
Sanniganti Venkata Satyavathi & Others ... Respondents

To,
R-3: Sanwar, S/o. Israil, SHAHZADPUR (131) Mawat, Pingwan, Hariyana-122508 (Driver of the Lorry Bearing No.AP 16 TE 5649)

పై నెంబరు O.Pని పిటీషనర్లు యాక్సిడెంటుకి నష్టపరిహారము కోరుచూ దాఖలు చేయగా సదరు పిటీషన్ లో 3వ రెస్పాండెంట్ అయిన మీరు కోర్టు నోటీసులు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ వార్త పత్రిక ద్వారా మీకు తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది:01-11-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం. 10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేనిచో శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:01-11-2024

కటకంశెట్టి శివ ప్రసాద్,
పిటీషనర్లు తరపు అడ్వకేట్, గుంటూరు.

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, తెనాలి
ఐ.ఎ.521/223 ఇన్ ఐ.ఎ.574/2018
ఇన్ ఓ.యస్. నెం.55/2010

1. ఉయ్యూరు స్వరాజ్యలక్ష్మి (డైడ్).
2. తాటిపర్తి శివనాగ కుమార్
3. ఈడ కృష్ణకుమారి (డైడ్)
4. ఈడ రంగారెడ్డి
5. ఈడ పృధ్వీకుమార్ రెడ్డి
6. వింతా కుసుమ
7. కొల్లి వెంకట పద్మావతి

...పిటీషనర్స్ / ప్రపోజ్డ్ యల్.ఆర్ ఆర్1

ఎదిరి

1. ఉయ్యూరు అప్పిరెడ్డి తండ్రి వెంకట సుబ్బారెడ్డి,
2. ఉయ్యూరు లిఖిత భార్గవి తండ్రి అప్పిరెడ్డి
3. ఉయ్యూరు సాయిచంద్ రెడ్డి తండ్రి అప్పిరెడ్డి

....రెస్పాండెంట్స్

1 నుండి 3 నివాసము చినపరిమి గ్రామం, చుండూరు మండలం,

అండర్ ఆర్డర్ 22 రూల్ 3 & ఆర్డర్ 6 రూ.17 & సెక్షన్ 151 సి.పి.సి. నోటీసు

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా ఉయ్యూరు స్వరాజ్యలక్ష్మీ గారు చనిపోయినందున పిటీషనర్స్ 2. 4 నుండి 7లను వారసులుగా ఐ.ఎ. నెం.574/2018 ఫైనల్ డిక్రీ పిటీషన్లో జేరమని పైకోర్టులో పిటీషనర్లు పిటీషన్ దాఖలు చేసుకొని మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనకుండగా కావాలని కాలయాపన చేయుచున్నందున పై కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసు పంపించడమైనది. కావున మీరు 16-10-2024 పై కోర్టులో స్వయంగా గాని, మీ న్యాయవాది ద్వారా గాని ఉదయం 10-30 గం॥ల కు పైకోర్టుకు హాజరె మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

"శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం"

తెనాలి
వాయిదా తేది. 16-10-2024.

ఆరిమండ రామిరెడ్డి.
వేమూరి రాజశేఖర్
వేమూరి రవి
కళ్ళం శేషిరెడ్డి
పిటీషనర్ తరపు న్యాయవాదులు
కొత్తపేట, తెనాలి.
సెల్ నెం.9440227079, 8247709168

మహారాజశ్రీ గుంటూరు 5వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం.341/2018

బిట్వీన్:
నూకా దుర్గా ప్రసాద్ ....వాది
మరియు
యనమల చరబండి రాజు మరియు ఇతరులు. ....ప్రతివాదులు

టు,
D-3: గుంజి లక్ష్మీ ప్రసన్న,భర్త.దానా రావు, నివాస డోర్ నెం.25-23-166/ఎ, 1వలైను, కొండా వెంకటప్పయ్య కాలనీ, గుంటూరు -522004.

పై నెంబరు దావాలో 3వప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:28-10-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:28-10-2024

యం.డి.ప్రసాద్,
వాది తరపు న్యాయవాది,
గుంటూరు,
సెల్: 94404 90441

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No.8/2024

Between:
1.Bavirisetty Jagan Mohan Rao,
2.Bavirisetty Madhu Sudhana Rao,
3.Bavirisetty Ramesh,
4.Bavirisetty Mastan Rao, ...Plaintiffs
Vs
1.Sriram Adilakshmi,
2.Sriram Ratna Sai,
3.Sriram Surya Teja,
4.Sriram Jauendra Krishna,
5.Sriram Vijaya Chandra,
6.Smt Sriram Koteswaramma, ...Defendats

To:
5వ ప్రతివాది: Sriram Vijaya Chandra, S/o Late Sriram Ramarao, Flat No.505, Tapaswani Residency, Burnpet, Narasaraopet Town &Mandal, Palnadu Distrcit(old Guntur District)

పై నెంబరు OS.No.8/2024 దావా నందు ప్రతివాది అయిన మీరు పై కోర్టునుండి అనేక మార్లు నోటీసులు/సమన్లు పంపినను మీకు ముట్టక/మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసు/సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలిజేయటమైనది. వాయిదా 04-11-2024వ తేదీ అయియున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.04-11-2024న ఉదయం గం॥ 10-30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరపు లాయరు గారి ద్వారా గానీ హాజరై పై దావా నందు మీయొక్క వాదనకు అనుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయటమైనది.

వాయిదా తేది:04-11-2024

ఇట్లు
కొడాలి నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది, చిలకలూరిపేట.

బహిరంగ ప్రకటన
మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ గారి కోర్టులో
O.S No. 253 / 2023

Between:
Movva Venkata Srinivasa Rao ....Petitioner/ Plaintiff
Vs
Thatiparthi Saikrishna Reddy ...Respondent/ Defendant

To:
ప్రతివాది/ **Respondent :**
Thatiparthi Saikrishna Reddy, S/o Ramireddy, Door No.3-37, Karuchola Village & Post, Edlapadu Mandal, Palandu District (old Guntur district)...

పై నెంబరు OS. No: 253/2023 దావాలో మరియు సదరు దావాలో వేసిన I.A No.2316/2024 నందు ప్రతివాది అయిన మీరు పై కోర్టునుండి అనేక మార్లు నోటీసులు / సమన్లు పంపినను మీకు ముట్టక/ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసు / సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా 'తెలియజేయటమైనది. వాయిదా 14-10-2024 వ తేదీ అయియున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.14-10-2024న ఉదయం గం॥ 10-30 ని//లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరపు లాయరు గారి ద్వారా గానీ హాజరై పై దావాలో మరియు సదరు దావాలోని I.A No.2316/2024 నందు మీయొక్క వాదనకు అనుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది: 14-10-2024.

ఇట్లు
కొడాలి నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది, చిలకలూరిపేట,

మహారాజశ్రీ చిలకలూరిపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No.28/2024

Between:
Movva Venkata Srinivasa Rao ...Petitioner/Plaintiff
Vs
Thatiparthi Saikrishna Reddy. ...Respondent/Defendant

To
ప్రతివాది/**Respondent:**
Thatiparthi Saikrishna Reddy, S/o Ramireddy, Door No.3-37, Karuchola Village & Post, Edlapadu Mandal, Palnadu District(old Guntur District)

పై నెంబరు OS.No.28/2024 దావాలో మరియు సదరు దావాలో వేసిన I.A.No.2315/2024 నందు ప్రతివాది అయిన మీరు పై కోర్టునుండి అనేక మార్లు నోటీసులు/సమన్లు పంపినను మీకు ముట్టక/మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సదరు పై దావాలో నోటీసు/ సమన్లు నిమిత్తము శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయటమైనది. వాయిదా 14-10-2024వ తేదీ అయియున్నది. కావున మీరు పై దావా వాయిదా రోజు అనగా ది.14-10-2024న ఉదయం గం॥ 10-30ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, మీ తరపు లాయరు గారి ద్వారా గానీ హాజరై పై దావాలో మరియు సదరు దావాలోని I.A.No.2315/2024 నందు మీయొక్క వాదనకు అనుగుణముగా సమాధానము మరి ఏదేని కౌంటర్ క్లెయిమ్ వంటి ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షములో దావా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

వాయిదా తేది:14-10-2024

ఇట్లు
కొడాలి నాగేశ్వరరావు,
వాది తరపు న్యాయవాది, చిలకలూరిపేట.

దావా సమన్లు
IN THE COURT OF THE HONBLE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION::GUNTUR
OS No:1096/ 2019

Between:
State Bank Of India,SMEC, Krishna Nagar,Guntur,Rep.by its Chief Manager ....Plaintiff
And
Busi Padmavathi ....Defendant

To.
Busi Padmavathi,W/o.Srinivasa Rao, R/o. Plot No.101, Pranitham Plaza, near Naveen Public School, Nagaralu, Guntur, Guntur Dt.,

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:24-10-2024 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:24-10-2024

లంకా విజయకుమార్,
లంకా వంశీకృష్ణ,
వాది తరపు అడ్వకేట్స్,
రవీంద్ర నగర్, గుంటూరు.

ఐసిఐసిఐ బ్యాంకు ఖాతాదార్లకు అండగా ఉంటాం

బ్రాంచిని సందర్శించిన ఎమ్మెల్యే పుల్లారావు - ప్రతి బాధితునికీ న్యాయం చేయాలని ఆదేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఐసిఐసిఐ బ్యాంకుల్లో మూడేళ్లుగా భారీ ఎత్తున గోల్‌మాల్ జరుగుతుంటే యాజమాన్యం, ఉన్నతాధికారులు ఎందుకు పసిగట్టలేక పోయారని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. బ్యాంకును బుధవారం సందర్శించిన ఆయన మాట్లాడుతూ అక్రమల్లో స్థానిక బ్రాంచి సిబ్బంది ప్రమేయం కూడా ఉన్నట్లు కనిపిస్తోందని అన్నిరు. మేనేజర్, గోల్డ్ అప్రైజర్ మోసానికి ఖాతాదారులు బలయ్యారని, చిలకలూరిపేట, నరసరావుపేట, విజయవాడ బ్రాంచ్‌ల్లో అవకతవకలు జరిగాయని అన్నారు. ఎన్‌ఆర్‌ఐలతో పాటు పెళ్లిళ్లు, ఇళ్లు, ఇతర అవసరాలకు దాచిపెట్టుకున్న వాళ్లను నమ్మకాన్ని ఇంతగా దెబ్బతీయడం బాధ కలిగిస్తోందన్నారు. ఇప్పటివరకు 100 మంది బాధితులు వచ్చారని, 76 మంది ఫిర్యాదు చేశారని ఆర్ఎం చెప్పారన్నారు. ఆధారాలు లేకుండా ఎవరైతే నగదు ఇచ్చారో వాటిపైనా విచారణ జరిపిస్తామని చెప్పారన్నారు. బ్యాంకుపై ఒత్తిడి తెచ్చి వారికి న్యాయం జరిగేలా చేస్తామని, ఒక్కరికి కూడా అన్యాయం జరగడానికి వీల్లేదని అన్నారు. ఈ కేసును సీఐడీకి అప్పగించినట్లు బ్యాంకు అధికారులు చెబుతున్నారని, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్‌తో తాను మాట్లాడతానని చెప్పారు. ఇది తప్పకుండా సీబీఐకి కూడా వెళ్లాల్సిన అవసరం ఉందనిన్నారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి విచారణ జరపాలని కోరుతామన్నారు. రూ.వందల కోట్లలో మోసానికి పాల్పడి ఉంటారని, బాధితులందరికీ బ్యాంకు ద్వారా చెల్లింపులు జరిగే వరకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు.

సమస్యను ఎమ్మెల్యేకు చెబుతున్న బాధితులు

తొలగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలి

- నాయకులకు కొమ్ముకాయొద్దు.. కార్మికులకు దన్నుగా ఉండండి : ఎమ్మెల్సీ కెఎస్
- లక్ష్మణరావుకు వినతిపత్రం ఇచ్చిన బాధిత కార్మికులు - కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ప్రజలు తమ దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కరించాల్సిన అధికారులు అధికార పార్టీకి కొమ్ము కాస్తూ వారు చెప్పిన విధంగా చిరుద్యోగులను తొలగించడం తగదని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు విమర్శించారు. తొలగించిన ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపుల నేపథ్యంలో వేటుకు గురైన మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం ఉద్యోగులు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో లక్ష్మణరావుకు బుధవారం విన్నవించారు. తాము 10 రోజులు నుండి మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ చిరుద్యోగుల పట్ల రాజకీయ వేధింపులు తగదని, రాజకీయ ఒత్తిళ్ళకు తలొగ్గకుండా చట్ట ప్రకారం వ్యవహరించాలని, ఈ విధంగా చేసిన ఎంతోమంది అధికారులు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని చెప్పారు. అధికార పార్టీ నాయకులు చెప్పే తప్పుడు ప్రతిపాదనలను సున్నితంగా తిరస్కరించి కార్మికులు, చిరుద్యోగుల పక్షాన నిలవాలని కోరారు. యూనియన్ ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షులు షేక్ చిన్నఅల్లాబక్ష మాట్లాడుతూ తమను విధుల్లోకి తీసుకుని ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, అప్పటి వరకూ పోరాటం చేస్తామని ఉద్ఘాటించారు. విధుల్లోకి తీసుకోవాలని ఎమ్మెల్యేని అడిగితే 2 నెలలుగా చూద్దాం చేద్దాం అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా బుధవారం దీక్షలకు పిడిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు, ఎన్.రామారావు సంఘీభావం తెలిపారు. సిఐటియు నాయకులు సిలార్ మసూద్, ఎస్‌డి రబ్బాని, మున్సిపల్ ఉద్యోగులు బి.నాగమల్లేశ్వరి, ఎస్.రమాదేవి, షేక్ మహబూబ్ సుభాని, మహబూబ్ బాషా, సైదా, పి.రమణ, షైలు, ఎ.పద్మ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఆస్తులను పరిరక్షిస్తాం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

జిల్లా పరిషత్ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షిస్తామని ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. సత్తెనపల్లిలో స్థల దాత కట్టమూరి నరసింహారావు జిల్లా పరిషత్ గెస్ట్‌హౌస్ ప్రాంగణానికి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణతో కలిసి చైర్‌పర్సన్ బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లాలో 2500 ఎకరాల జిల్లా పరిషత్తు భూములున్నాయని, వాటిని అన్యాక్రాంతం కాకుండా కాపాడుతామని చెప్పారు. గతంలో ఒక ఎమ్మెల్యే సత్తెనపల్లిలోని స్థలాన్ని ఆక్రమించాలని చేసిన ప్రయత్నాన్ని తాను ఎదుర్కొన్నానని వెల్లడించారు. ఎమ్మెల్యే సహకారంతో అభివృద్ధి చేస్తామన్నారు. గెస్ట్‌హౌస్‌కు రూ.30 లక్షలు కేటాయించాలని ఎమ్మెల్యే కోరగా త్వరగా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను చైర్‌పర్సన్ ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ వై.రామస్వామి, డిఇ శేఖర్‌బాబు అధికారులు పాల్గొన్నారు.

ఎపిపి కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

సత్తెనపల్లి అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, నర్సరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు న్యాయవాదులు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - దాచేపల్లి

సిపిఎం పట్టణ మహాసభ స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగింది. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, జిల్లా కమిటీ సభ్యులు పెద్దిరాజు మాట్లాడారు. పలు దాచేపల్లి నుండి తంగెడ వరకు వెళ్లే రోడ్డు పూర్తిగా పాడయి ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే రోడ్డును వేయించాలని డిమాండ్ చేశారు. ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులను విచ్చలవిడిగా కొనసాగుతున్నాయని, వాటిని వెంటనే తొలగించాలని కోరారు. కృష్ణానది చెందనే ఉన్నా తాగునీటి కష్టాలు తప్పడం లేదని, ప్రతిఇంటికీ నీరందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దాచేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో సిమెంట్ కర్మాగారాలు నిర్మాణం చేస్తామని భూములను తీసుకోవడంతోపాటు ఫ్యాక్టరీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఇప్పటికీ ఉద్యోగాలు ఇవ్వకుండా పొలం ఇచ్చిన రైతులను ఇబ్బంది పెడుతున్నారని, తక్షణమే ప్రభుత్వం పరిశీలించి పొలం ఇచ్చిన రైతు కుటుంబాల్లో ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తీర్మానాలను మహాసభ ఆమోదించింది. అనంతరం నూతన కార్యదర్శిగా గోవింద్‌ను ఎన్నుకున్నారు.

ప్రజాశక్తి-చిలకలూరిపేట

సిపిఎం ఒకటో శాఖ మహాసభ చిలకలూరిపేటలో సాతులూరు చినరాజరావు నగర్, చంద్రమౌళి పార్కులో బుధవరం నిర్వహించారు. తొలుత జెండాను సీనియర్ నాయకులు టి.ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు కె.తాత్విక్ మాట్లాడారు. వార్డులోని డ్రెయినేజీ కాల్వలను పెద్దకాల్వలోకి కలపాలని, పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని డిమాండ్ చేశారు. పేదలందరికీ ఇళ్లస్థళంతోపాటు ఇంటి నిర్మాణానికి డబ్బులివ్వాలన్నారు. స్థానిక బాలయ్య ఇంటి వద్ద నుంచి పెదనందిపాడు రోడ్డు వరకు నూతన రహదార్లు నిర్మించాలని, సైడు కాల్వలు, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ కాలనీలో ఖాళీగా ఉన్న స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలని, తాగునీటి సరఫరా కోసం పైపులైన్లు వేయాలని డిమాండ్ చేశారు. కూటమి ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. ఈ మేరకు తీర్మానాలను మహాసభ ఆమోదించింది. అనంతరం నూతన కార్యదర్శిగా సాతులూరు లూథర్‌ను ఎన్నుకున్నారు. పి.వెంకటేశ్వర్లు, బి.క్రాంతి, బి.యసోదమ్మ, ఎస్.కృపారావు పాల్గొన్నారు.

పర్యాటక రంగాన్ని బలోపేతం చేయాలి

ప్రజాశక్తి - విజయపురిసౌత్

పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పర్యాటక రంగ సిబ్బందికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి చెప్పారు. పర్యాటక ప్రాంతమైన ఎత్తిపోతలలో బుధవారం పర్యటించిన ఎమ్మెల్యే ఎత్తిపోతల జలపాతాన్ని పరిశీలించి సందర్శకులతో మాట్లాడారు. పర్యాటక రంగం అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వసతి సముదాయాలను తనిఖీ చేశారు. క్యాంటీన్‌లో సౌకర్యాల, ఆహార పదార్థాలు, నాణ్యతలను పరిశీలించారు.

విజయపురిసౌత్‌లోని శ్రీ సీతారామాలయం రాజ గోపుర శిఖర కలశ ప్రతిష్టను బుధవారం వైభవంగా నిర్వహించగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి దంపతులు హాజరయ్యారు. అనంతరం సీ టైపులోని కనకదుర్గ దేవాలయంలో ఎమ్మెల్యే విద్యార్థులకు పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. సీతారామాలయంలో 5 వేల మందికి అన్నదానం చేశారు. ఇదిలా ఉండగా విజయపురిసౌత్‌లోని శ్రీ కనకదుర్గా ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికైన మైలపల్లి అప్పలరాజును ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అభినందించారు. ఎమ్మెల్యేను వెల్దుర్తిలోని ఆయన నివాసం వద్ద అప్పలరాజుతో పాటు టిడిపి నాయకులు కలిశారు. కార్యక్రమాల్లో నాయకులు జె.అక్కిరెడ్డి, పి.పుల్లయ్య, ఆలయ అధ్యక్షులు కె.వసంత కుమార్‌రెడ్డి, బి.వెంకటేశ్వర్లు, జి.శ్రీను, ఎం.అప్పలరాజు, సత్తిబాబు, ఎ.కోటయ్య, బసివిరెడ్డి, వెంకటేశ్వర్లు, పరమేశ్వరావు, జి.ధనుంజయరావు, నర్సింహులు, సిహెచ్ అప్పలరాజు, భూలోక, కాశిం, కె.రాజు, రామ్‌చంద్, జి.కొండలు, రాజారావు పాల్గొన్నారు.

రూ.60 వేల సరుకు సీజ్

ప్రజాశక్తి-ఈపూరు

నకిలీ పురుగుమందులు అమ్మిన వారిపై చట్టపరమైన చర్యలుంటాయని మండల వ్యవసాయాధికారి ఆర్.రామారావు హెచ్చరించారు. మండలంలోని ఇనిమెళ్లలో ఎరువులు, పురుగుమందు షాపులను రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన బుధవారం తనిఖీలు చేశారు. రామకృష్ణ ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్ట్ సైడ్స్ షాపులో పీసీలు లేని కారణంగా రూ.53,821 విలువచేసే పురుగుమందుల అమ్మకాలను నిలుపుదల చేశారు. మణికంఠ ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులో పీసీలు లేకపోవడంతో రూ.6,950 విలువగల పురుగుమందుల అమ్మకాలను నిలిపేశారు. జి2, జి3 అనుమతులు కలిగిన బయో ఉత్పత్తులను అమ్ముకోవచ్చని చెప్పారు. రైతులకు బిల్లులు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు.

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆటల పోటీలు

ప్రజాశక్తి - దాచేపల్లి : విజయదశమి సందర్భంగా దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని బిసి కాలనీలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు టిడిపి సీనియర్ నాయకులు పగడాల భాస్కరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో పోటీలను రెండో సంవత్సరం నిర్వహించడం అభినందనీయమన్నారు. మున్సిపల్ కౌన్సిలర్ షరీఫ్ మాట్లాడుతూ సమస్యలపై పోరాటాలతోపాటు ఇలా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలు పోటీలు నిర్వహిస్తూ ఉత్సాహం కలిగిస్తున్నారని నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఆంజనేయరాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కె.సాయి కుమార్, ఆనంద్, సంజయ్, గోపి, వేణు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నివాసాల మధ్య మద్యం షాపు వద్దని వినతి

ప్రజాశక్తి - తాడేపల్లి

ప్రజల నివాసాల మధ్య బార్ షాప్ వద్దే వద్దని సుందరయ్య నగర్‌లో మహిళలు తాడేపల్లి ఎమ్మార్వో ముందు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. గతవారం ఎన్టీఆర్ కట్టనుండి సుందరయ్య నగర్ వెళ్లే నలభై అడుగుల రోడ్లో ఏర్పాటుచేసిన బారువల్ల తాము ఇబ్బందులు పడుతున్నామని మహిళ లు తాడేపల్లి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై స్పందించిన ఆయన బుధవారం ఆ ప్రాంతానికి వెళ్లి విచారణ జరిపారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మందుబాబులు ఆగడాల వల్ల తాము పడుతున్న ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. నివాసాల మధ్య బార్ షాప్ ఉండటంవల్ల మందు బాబులు ఆగడాలతో తాము విసిగి వేసారి పోయామని, తాగి తూలుతూ వచ్చే,పోయే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని తమ ఆవేదన ఆందోళన వ్యక్తపరిచారు. రాత్రి ఆరు గంటలు అయితే రోడ్లోకి వెళ్లాలంటేనే భయపడి పోతున్నామని తమ బాధను తహశీల్దార్ మరియు పోలీసులు ముందు వ్యక్తపరిచారు. పచ్చని పంట పొలాలు బీరు సీసాలతో ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయని రైతులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో బారు ఉండటం వల్ల తాము మానసిక ప్రశాంతత కూడా కోల్పోయామని అధికారుల ముందు చెప్పారు. గతంలో ఈ ప్రాంతంలో హత్యలు జరిగిన

ఉదాంతాన్ని కూడా గుర్తు చేశారు. పచ్చని పంట పొలాల మధ్య గౌరవంగా బతికే తమ ఇళ్ల సమీపంలోకి వ్యభిచార కేంద్రాలు, గంజాయి కేంద్రాలు వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిబంధనలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి వరకు ఇక్కడ బారు నిర్వహిస్తున్నారని చెప్పారు. నివాస ప్రాంతాల దగ్గర బారు ఉండటం వల్ల తమ కుటుంబాల్లో కొంతమంది వ్యసనపరులుగా తయారై కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని చెప్పారు. మహిళలు చెప్పినదంతా విన్న తాడేపల్లి తహశీల్దార్ సీతారామయ్య సమస్యను సానుకూలంగా పరిష్కరిస్తాన ని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు ఉషా, సుధా, శాంత కు మారి, వసుందర, సత్య, వాణి, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

రజక వృత్తిదారులకు ఎన్నికల హామీలు అమలు చేయాలి

ప్రజాశక్తి - తాడేపల్లి

ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం రజక వృత్తిదారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి బొజ్జ సుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం తాడేపల్లిలోని నవోదయ కాలనీ. సి ఎస్ ఆర్ కళ్యాణమండపం, అమరావతి ఐకాన్ తదితర ప్రాంతాల్లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజకులకు సామాజిక రక్షణ చట్టం తేవాలని కోరారు. రజకుల అభివృద్ధికి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేసి విధి విధానాలు రూపొందించాలని విజ్ఞప్తి చేశారు. రజకుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు అవసరమైన పరికరాలు అందజేయాలని కోరారు. 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వృద్ధాప్య పింఛన్ ఇవ్వాలని కోరారు. వృత్తిదారులు నివసిస్తున్న ప్రాంతంలో కమిటీ హాల్స్ నిర్మాణం చేయాలని తీర్మానించారు. గ్రామాల్లో ఉన్న చెరువులపై వృత్తిదారులకు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. పట్టణం మరియు నగరంలో ఆధునిక దోబీ ఘాట్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, నాయకులు పి శ్రీనివాసరావు, ఏ రాంబాబు, ఎం నరసింహారావు, కే యానాదిరావు, కే గిరిరాజు తదితరులు పాల్గొన్నారు.

చెక్ అందచేస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

వైద్య ఖర్చుల కోసం బాధితుడికి వేద సీడ్స్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-గుంటూరు

కుంచనపల్లి గ్రామానికి చెందిన బి.శ్రీనివాసరావుకు వైద్య ఖర్చుల కోసం రూ.15వేలు వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్ బాధితుడి కుటుంబ సభ్యులకు బుధవారం వేద సీడ్స్ కార్యాల యంలో అందచేశారు. ఈ సందర్భంగా ఎండీ డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ఈనెల మూడో తారీఖున కాజా టోల్‌గేట్ వద్ద శ్రీనివాసరావుకు యాక్సిడెంట్ అయిందని, మెరుగైన వైద్యం కోసం నగరంలోని ఓ ప్రైవేట్ హస్పి టల్‌లో చికిత్స చేయిస్తున్నామని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆర్థిక తోడ్పాటును అంద చేసిన వేద సీడ్స్ యాజమాన్యానికి వారు కృతజ్ఞ తలు తెలిపారు. కార్యక్రమంలో వేద సీడ్స్ హెచ్ ఆర్ జీఎం తోట రంగారావు, ప్రొడక్షన్ జీఎం గుడి సతీష్ కుమార్, పీఆర్‌ఓ ఇక్కుర్తి వెంకటేష్, గాజుల సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

ఒడిశాలో పర్యటించిన జిఎంసి కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

ఒడిశా, తెలంగాణ రాష్ట్రాల్లోని మున్సిపల్ కార్పొరేషన్లలో అమలు చేస్తున్న కార్యక్రమాల అధ్యయన యాత్రలో భాగంగా గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు, బృందం బుధవారం బాసుషై మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఒడిస్సా అర్బన్ అకాడమిలో వివిధ

ఘన వ్యర్థాల నిర్వహణను పరిశీలిస్తున్న కమిషనం

ప్రాజెక్ట్‌లను పరిశీలించింది. ఈ సందర్భంగా కమిషనర్‌కు ఒడిస్సా అర్బన్ అకాడమీలోని వికేంద్రీకత ఘన, వ్యర్థాల నిర్వహణ సెంటర్, మల వ్యర్థాల శుద్ధి కేంద్రాల పని తీరుని స్థానిక అధికారులు వివరించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ ప్లాంట్, వ్యర్థాల నుండి ఇతర ఉత్పత్తుల తయారీప్లాంట్, వ్యర్థాలతో కంపోస్ట్ తయారీ యూనిట్లను పరిశీలించిన కమిషనర్ బందం ప్లాంట్‌ల నిర్వహణకు ఖర్చులు, కార్మికులు, యంత్రాల సామర్థ్యం స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు.

స్వేచ్ఛ నాటకంలో సన్నివేశం, గురితప్పిన వేట నాటికలో సన్నివేశం

ఆధ్యంతం.. రసరంజకం..

వీణ అవార్డ్స్ జాతీయ స్థాయి నాటకోత్సవాలు

ప్రజాశక్తి-తెనాలి

వీణ అవార్డ్స్ నాటకోత్సవాలు ఆధ్యంతం రసవత్తరంగా సాగుతున్నాయి. ప్రేక్షకులను మంత్రముగ్దులను చేస్తున్నాయి. పద్యనాటకాలు, సాంఘిక నాటక, నాటిక పోటీలు తెనాలి కళావైభవానికి అద్దం పడుతున్నాయి. స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో పట్టణానికి చెందిన కళల కాణాచి, విజయవాడకు చెందిన వేద గంగోత్రి ఫౌడేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలు బుధవారం నాటికి మూడో రోజుకు చేరాయి. నాటక ప్రదర్శనల్లో భాగంగా బుధవారం పెదకాకాని గంగోత్రి వారి 'అష్టమ పసుపు' సాంఘిక పద్యనాటకం, హైదరాబాద్ విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ వారి 'స్వేచ్ఛ' సాంఘిక నాటకం, చీరాల పూర్ణోదయ ఆర్ట్స్ వారి 'నేనేం చేసుకుంటాను', రసఝరి పొన్నూరు వారి 'గురి తప్పిన వేట' సాంఘిక నాటికలు ప్రదర్శించారు. కథాంశాన్ని పరిశీలిస్తే మనుషుల్లో దానగుణం, దానాల్లోకెల్లా అది గొప్ప ఇది గొప్ప అని చెబుతుంటారు పెద్దలు. అయితే సైన్స్ అభివృద్ధి చెంది, వైద్యంలో ఆధునీకత చోటుచేసుకత చోటుచేసుకున్న తరుణంలో రక్తదానం గొప్పదని, అది కేవలం మనిషి మాత్రమే ఇవ్వగలిగందన్న భావన ప్రతి ఒక్కరిలో ఉంది. అయితే దానికి మించిన దానం కూడా ఉందని, అదే అవయవదానమన్న సందేశమే అష్టమ పసుపు ఇతి వృత్తం. బొక్కా శ్రీనివాసరావు రచనకు నాయుడు గోపి దర్శకత్వం వహించారు. పొన్నూరు రజఝరి వారి 'గురి తప్పిన వేట' నాటిక పిన్నిమనేని మృత్యుంజయరావు రచనకు వైఎస్ కృష్ణేశ్వరరావు దర్శకత్వం వహించారు. డబ్బు సంపాదించేందుకు అడ్డదారులు తొక్కుతున్న యువతకు, రాజమార్గంలో సంపాదిస్తే ఆ ఘనత ఎప్పటికీ నిలిచి ఉంటుందని, అడ్డదారులు తొక్కితే అడ్డంగా బుక్కైపోతారన్న సందేశంతో నాటిక సాగుతుంది. నటీనటులు వారి వారి పాత్రలకు జీవం పోశారు. ప్రతి సన్నివేశాన్ని రక్తికట్టించారు. కార్యక్రమాలను కళల కాణాచి బృందం బుర్రా సాయిమాధవ్, చెరుకుమల్లి సింగారావు, గోపరాజు విజయ్, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

గ్రామంలో సమస్యలతో పాటు, రైతుల సమస్యలను పరిష్కరించాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఈమని అప్పారావు కోరారు. బుధవారం దుగ్గిరాల సిపిఎం కార్యాలయంలో వల్లభనేని సాంబశివరావు, కొండూరు కోటయ్య ప్రాంగణంలో నాయకులు సిహెచ్ పోతురాజు అధ్యక్షతన శాఖ మహాసభ నిర్వహించారు. సభలో ఈమని అప్పారావు మాట్లాడుతు దుగ్గిరాలలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, గ్రామానికి ప్రత్యేక విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని, రైతులకు అన్నదాత సుఖీభవ అమలు జరపాలని తదితర అంశాలను పరిష్కరించాలని మహాసభ తీర్మానించిందని తెలిపారు. అనంతరం శాఖ కార్యదర్శిగా ఎన్ యోగేశ్వరరావును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నాయకులు జెట్టిబాలరాజు, బి అమ్మిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎం రవి

టిడ్కో గృహాల రుణాలు రద్దు చేయాలి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని లోని టిడ్కో గృహాల లబ్ధిదారుల బ్యాంకు రుణాలను రద్దు చేయాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి తెలిపారు. బుధవారం దొండపాడులో సిపిఎం శాఖ మహాసభ నాయకులు చేవూరి కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు. శాఖ మహాసభలో పలు తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతు రాజధాని గ్రామాల్లో చేసేందుకు పని లేక కుటుంబాలు గడవక పేదలు ఇబ్బందులు పడుతున్నారని,వారికి ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఉచిత ఇసుకను సక్రమంగా సరఫరా చేయాలని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి, ఇంధనచార్జీల పేరుతో ప్రజలపై భారాలు మోపేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని కోరారు. మహాసభ లో దొండపాడు సిపిఎం శాఖ నూతన కార్యదర్శిగా చేవూరి నరసమ్మను ఎన్నుకున్నారు. మహాసభలో సిపిఎం నాయకులు సిహెచ్ కోటేశ్వరరావు, కె చిన్నమ్మాయి, చేవూరి రమణ పాల్గొన్నారు.

20న అంబేద్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాల ఆవిష్కరణ

ప్రజాశక్తి - చేబ్రోలు

మహోన్నత వ్యక్తులు బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలను 20వ తేదీన మండలంలోని పాతరెడ్డిపాలెంలో ఆవిష్కరిస్తున్నామని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ తెలిపారు. ఈమేరకు బుధవారం ఆవిష్కరణ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కూచిపూడి సత్యం మాదిగ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు మురికిపూడి హృదయరాజు మాదిగతో కలసి మీడియాతో మాట్లాడారు. దశాబ్దాల మాదిగల కల అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పుతో నేడు సాకారమయ్యిందన్నారు. పాత రెడ్డిపాలెం గ్రామంలో ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణకు భారీగా ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ సభలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పాల్గొంటారని తెలిపారు. ఎమ్మార్పీఎస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు, మాల మాదిగ సోదరులు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొన్నూరు నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ నేతలు పిలుపునిచ్చారు.

వ్యవసాయాధికారుల సూచనలతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు సాగు పద్ధతులు పాటించి మంచి దిగుబడులు సాధించాలని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టిడిపి సీనియర్ నాయకులు బొడ్డపాటి పేరయ్య అన్నారు. నరసరావుపేట మండలం ఇక్కుర్రులో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖాధికారి వి.నరేంద్రబాబు మాట్లాడుతూ వరి సాగు చేసే ముందు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవడంతో పాటు ఆరోగ్యకర నారుతో నాటు వేసుకోవాలని చెప్పారు. భాస్వరపు ఎరువులను దుక్కిలో మాత్రమే వేసుకోవాలని, పై పాటుగా వేయరాదని సూచించారు. పైరు పెరుగుతున్న సమయంలో ఎరువు, పురుగు మందులను అధిక మోతాదులో వాడకూడదన్నారు. మోతాదుకు మించిన మందుల వాడకంతో పైర్లు నష్టపోవడంతో పాటు భూసారం కోల్పోతాయని తెలిపారు. ఆకుముడత పురుగును గమనించామని, దీనివల్ల లేత ఆకు పచ్చని గొంగళి పురుగులు ఆకు అంచులను దగ్గరగా చేర్చి ముడత కలగజేసి లోపల నుండి హరిత పదార్థాన్ని గోకి తింటాయని చెప్పారు. దూరం నుంచి చూసినప్పుడు పైరు సున్నం వేసినట్లుగా తెల్లగా కనిపిస్తుందన్నారు. నివారణకు ఎకరాకు కార్టప్ హైడ్రోక్లోరైడ్ 50 డబ్ల్యుసి పొడి లేదా క్లోరిపైరిఫాస్ 20 ఇసి, లేదా 2.5 మిల్లీ లీటరును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఇక్కుర్రు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సిఇఒ కె.శ్రీనివాసరావు గ్రామ వ్యవసాయ సహాయకులు జి.రవితేజ, రైతులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకూరపాడు

మండలంలోని బలుసుపాడు, 75 త్యాళ్లూరు గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖాధికారి శాంతి మాట్లాడుతూ పత్తిలో రసంపీల్చే, గులాబీ రంగు పురుగుల నివారణపై వివరించారు. మినుములో ఇనుప ధాతులోప నివారణకు అన్నభేది ఐదు గ్రాములు, నిమ్మ ఉప్పు 0.5 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని చెప్పారు. పంటల నిల్వ కోసం క్రోసూరు వ్యవసాయ మార్కెట్‌లో గిడ్డంగి సదుపాయాలున్నట్లు తెలిపారు. ఉద్యాన శాఖలో పథకాలను ఆ శాఖాధికారి శ్రీనిత్య వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు టి రాహుల్, కె.సుచరిత, పవన్, బలుసుపాడు సర్పంచ్ ఎన్.సాంబశివరావు, ఎంపిటిసి ఆర్.ఉమామహేశ్వరరావు, జి.పాపయ్య, ఐ.అబ్బయ్య, బి.జయరామిరెడ్డి పాల్గొన్నారు.

నరసరావుపేట మండలం ఇక్కుర్రులో రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ప్రజాశక్తి - క్రోసూరు

మండలంలోని హసనాబాద్, గాదేవారిపాలెం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడారు. ఈ-క్రాప్ నమోదుకు సంబంధించి రైతులు గురువారం లోపు ఇకెవైసి చేయించుకోవాలని, ఇందుకోసం రైతు సేవా కేంద్రాల్లో సంప్రదించాలని సూచించారు. పత్తిలో తెగుళ్ల నివాణపై అవగాహన కల్పించారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పథకాలను వెటర్నరీ అసిస్టెంట్ మల్లయ్య, సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు గురించి వ్యవసాయ మార్కెటింగ్ అధికారి ప్రమీలారాణి వివరించారు. ఈ-క్రాప్ నమోదైతేనే పంటను కొంటామన్నారు. రైతుసేవ కేంద్ర సిబ్బంది రుబియా బేగం, ఖాజా మొయినుద్దీన్, వెటర్నరీ అసిస్టెంట్లు వేణు, కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దాచేపల్లి

మాదినపాడులో నిర్వహించిన కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.పాపకుమారి మాట్లాడారు. రసాయన ఎరువులు వాడకం తగ్గించి జీవన ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వాడాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకొని సాయిల్ హెల్త్‌కార్డ్ ఆధారంగా ఎరువులు వాడాలన్నారు. పత్తి, కంది, వరి పైర్లలో యాజమాన్య పద్ధతులను వివరించారు. పత్తి పైరులో రసం పీల్చు పురుగులను గుర్తించామని, నివారణకు ఎసిఫేట్, పేను బంకకు ఇమిడాక్లోప్రిడ్, తామర పురుగులకు ఫిప్రోనిల్, తెల్ల దోమకు ప్రోఫినోపాస్ వాడాలని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ, పశుసంవర్ధక, ప్రకృతి వ్యవసాయ, మార్కెటింగ్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

జానపాడులో గ్రామ సభ నిర్వహించగా మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ-క్రాప్ నమోదు, పంటల బీమా, ఇతర పథకాలను వివరించారు. బిందు, తుంపర సేద్యంపై ఆసక్తి ఉన్న రైతులకు డ్రిప్ మరియు స్ప్రింక్లర్ పరికరాలు సబ్సిడీలో అందిస్తామన్నారు. కవాల్సిన వారు రైతు సేవా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. పంట కొనుగోలు, గిడ్డంగి సదుపాయంపై వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారి ఎన్.వెంకట సాయిరామ్ వివరించారు. అనంతరం వరి పొలాలను పరిశీలించారు. ఆకు చుట్టు పురుగు ఉధృతి ఉందని, ఐదు శాతం వేప గింజల కషాయం లేదా అజాడిరెక్టిన్ 10000 పిపిఎం, 200 మిల్లీ లీటర్లు లేదా క్లోరిఫైరిఫాస్ 500 మిల్లీ లీటర్లు లేదా కార్టఆఫ్హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు పిచికారి చేసుకోవాలని సూచించారు. ఉద్యాన సహాయకులు చౌదర్‌రెడ్డి, హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - బెల్లంకొండ

నాగిరెడ్డిపాలెం, గంగిరెడ్డిపాలెంలో పత్తిపైర్లను మండల వ్యవసాయ శాఖాధికారి డి.కష్ణయ్య పరిశీలించారు. పచ్చదోమ ఆశించి ఆకుల అడుగు భాగం నుండి రసం పీల్చి ఎర్రగా ముడుచుకొని పోవటం జరుగుతుందని, నివారణకు గాను ఫ్లోనికామిడ్ 60 గ్రాములు లేదా తీయామీతోక్సమ్ 40 గ్రాములు ఎకరాకు చొప్పున పిచికారి చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ తోటల పెంపకం ఆవశ్యకత, రాయితీల గురించి సూపర్‌వైజరు రవి వివరించారు. ఎకరాకు 50 మొక్కలు నాటుకోవాలని, పంట దిగుబడి 4వ సంవత్సరం మొదలు 35 సంవత్సరాలు వరకు వస్తుందని చెప్పారు. మొదటి 3 సంవత్సరాలు అంతర పంటలు సాగుకు ఎకరాకు రు.4200 రాయితీ వస్తుందన్నారు. పంట కొనుగోలు, మద్దతు ధరలపై మార్కెటింగ్ శాఖధికారి రఫి వివరించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు అయ్యప్ప, సీతారామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కిచ్చారెడ్డి, ఎ.సాంబశివరావు పాల్గొన్నారు.

వ్యాపారికి సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారి

శిక్షణ తీసుకునే వ్యాపారం చేయాలి

ప్రజాశక్తి- మాచర్ల

తగిన శిక్షణ తీసుకున్న తరువాతే వ్యాపారాలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఫుడ్‌సేఫ్టీ ట్రైనర్ కలకండ ప్రవీణ్ కుమార్ అన్నారు. వ్యాపార శిక్షణ పొందిన పట్టణానికి చెందిన పలువురు వ్యాపారులకు ప్రవీణ్ కుమార్ బుధవారం సర్టిఫికెట్లు అందించారు. వ్యాపారం చేసే ప్రతిఒక్కరూ తప్పనిసరిగా తగిన శిక్షణ తీసుకున్న తర్వాతే వ్యాపారం చేయాలన్నారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా జోనల్ హెడ్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి- మాచర్ల రూరల్

దేవీ నవరాత్రులు ఉత్సవాలు సందర్భంగా విద్యార్థులకు నూటన్స్ ఇంజినీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జూన్న శ్రీనివాసరెడ్డి పద్మావతి, చక్రధర్‌రెడ్డి దంపతులు పెన్నులు పుస్తకాలను పంపిణీ చేశారు. పట్టణంలోని అన్నపూర్ణేశ్వరి దేవాలయం, 13వ వార్డు కనకదుర్గ దేవాలయం, సరస్వతిదేవికి పూజలు చేసి 400 మంది విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. పత్తి ఫ్యాక్టరీ సాయిబాబా ఆలయాల్లో అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

శిక్షణను ప్రారంభించి మాట్లాడుతున్న ఎంపిపి జైబున్‌బి

పంచాయతీల అభివృద్ధిలో భాగస్వాములు కండి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలో ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు భాగస్వాములు కావాలని ఎంపిడిఒ బి.శ్రీనివాసరెడ్డి కోరారు. సత్తెనపల్లి ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన శిక్షణను ఎంపిపి జైబున్‌బి ప్రారంభించగా వివిధ అంశాలపై ఇఒపిఆర్‌డి ఎ.శ్రీనివాస్‌రెడ్డి వివరించారు.

మద్యం షాపుల దరఖాస్తుకు రేపటి వరకు అవకాశం

ప్రజాశక్తి - క్రోసూరు

పెదకూరపాడు నియోజకవర్గంలో 20 మద్యం షాపుల ఏర్పాటు నేపథ్యంలో వాటన్నింటికీ టెండర్లు వచ్చినట్లు ఎక్సైజ్ డీఎస్పీ రవీంద్ర తెలిపారు. క్రోసూరులో సిఐ తులసితో కలిసి బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నియోజకవర్గంలో క్రోసూరు సర్కిల్, పెదకూరపాడు సర్కిల్ ఉన్నట్లు తెలిపారు. పెదకూరపాడు సర్కిల్‌లో 80, క్రోసూరు సర్కిల్‌లో 121 దరఖాస్తులు అందినట్టు చెప్పారు. షాపుల దరఖాస్తులకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, శుక్రవారంసాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులకు అవకాశం కల్పించిందని తెలిపారు. 14న లాటరీ తీస్తారని, 16 నుంచి కొత్త మద్యం విధానం అమలులోకి వస్తుందని అన్నారు. క్రోసూరు పరిధిలోని మూడు మండలాల్లో క్రోసూరులో నాలుగు, అచ్చంపేటలో నాలుగు, బెల్లంకొండలో రెండు షాపుల కోసం దరఖాస్తులు ఆహ్వానించామని చెప్పారు.

అధికార పార్టీ పేరుతో ఆటోపాయింట్‌లో ఆక్రమణలు

ఎమ్మెల్యేకు చేయూత ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ కార్మికుల వినతి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఆటో పాయింట్ స్థలంలో అక్రమంగా వేసిన షెడ్లను వెంటనే తొలగించాలని చేయూత ఆటో అండ్ ట్రాలీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు ఎం.హరిపోతురాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. కార్మికులు మాట్లాడుతూ 2019 సంవత్సరం నుంచి ఆటో కార్మికులు ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఆటో పాయింట్‌లో వాహనాలు నిలుపుకొని జీవనం కొనసాగిస్తున్నామని, 40 మంది కార్మికులు ఈ ఆటో పాయింట్ లో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఇప్పటికే ఉన్న స్థలం సరిపోకపోగా రోడ్డు వెంబడి స్థలం కావడంతో వివిధ రకాల వ్యాపారస్తులు ఆ స్థలంపై కన్నేసి ఆక్రమిస్తున్నారని, ఇదేమిటని ప్రశ్నిస్తే అధికార పార్టీ నాయకుల అండదండలతోనే మేము ఈ షెడ్లు వేస్తున్నామని చెబుతున్నారని చెప్పారు. గతంలో జిల్లా గ్రంథాలయం ఉన్న స్థలం దగ్గర పాయింట్ ఏర్పాటు చేసుకున్నామని, ఆ తర్వాత మెయిన్ రోడ్‌లో ఉన్న లూథరన్ క్యాథలిక్ చర్చి దగ్గరకు ఆటో పాయింటు మార్చాలంటే మార్చామని అక్కడి నుంచి చర్చి కమిటీ సభ్యులతో ఇబ్బందులు ఏర్పడితే ఆర్ అండ్ బి బంగ్లా దగ్గరకి మార్చుకున్నామని వివరించారు. దీనిపై రెండ్రోజుల కిందట ఒన్‌టౌన్ ఎస్‌ఐను, మున్సిపల్ కమిషనర్‌ను కలిసి విన్నవించామని తెలిపారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఆటో పాయింట్‌లో ఆక్రమణలను తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు నాని రాజేంద్ర, కార్యదర్శి ఎ.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కె.చిన్నమల్లయ్య, కమిటీ సభ్యులు టి.వెంకట్రావు, ఇమ్మానుయేలు, ఎస్.శ్రీనివాసరావు, పి.వెంకటేశ్వర్లు, బి.వీర్రాజు, ఆర్.కాసియా, ఎ.రాము, ఎస్.సైదేశ్వరరావు పాల్గొన్నారు.

మస్తాన్‌వలి కుమార్తెకు నగదు అందజేస్తున్న డాక్టర్ రాంప్రసాద్

మృతుని కుటుంబానికి అక్షర నర్సింగ్ హోమ్ ఎమ్‌డి డాక్టర్ రాంప్రసాద్ సాయం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మృతుని కుటుంబానికి నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని కోటమ్మ మెమోరియల్ అక్షర నర్సింగ్ హోం ఎమ్‌డి డాక్టర్ రాంప్రసాద్ అండగా నిలిచారు. పట్టణంలోని 2వ వార్డు ఐలా బజారుకు చెందిన షేక్ మస్తాన్‌వలి (50) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న డాక్టర్ రాంప్రసాద్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల సాయాన్ని అందించారు.

ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో అట్టహాసంగా దసరా వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : సంస్కృతీ సంప్రదాయాలను యువతకు తెలియజెప్పేందుకు తమ కళాశాలలో దసరా వేడుకలు ఘనంగా నిర్వహించామని ఈశ్వర్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ చైర్మన్ షేక్ మీరావలి అన్నారు. నరసరావుపేట మండలంలోని కేసానుపల్లిలో గల కాలేజీలో బుధవార విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సంప్రదాయ వస్త్రాలంకరణలు, నృత్యాలతో భారతదేశంలో ప్రాంతాల వారీగా జరుపుకునే పద్ధతులతో దసరా వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు అమ్మవారి 9 అవతారాల వేషధారణలతో జరిపిన సాంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం మోహిద్దీన్, మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ కళాశాల స్థాపించిన దగ్గర నుండి ప్రతి ఏడాది ఆనవాయితీగా దసరా వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.నాగమల్లేశ్వరరావు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
గురువారం 10 అక్టోబర్ 2024

మెరుగైన ప్రజా రవాణా ప్రభుత్వ లక్ష్యం

తెనాలి డిపోకు కేటాయించిన 6 బస్సులను ప్రారంభించిన మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రజాశక్తి - తెనాలి

ప్రజా రవాణాకు మెరుగైన అవకాశాలు కల్పించటమే ప్రభుత్వ లక్ష్యమని, దీనికి ఆర్టీసీ సహకారం గొప్పదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలి డిపోకు నూతనంగా ప్రభుత్వం కేటాయించిన ఆరు బస్సులను బుధవారం మంత్రి ప్రారంభించారు. డిపో మేనేజర్ రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలకు సైతం ఆర్టీసీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం ఆర్టీసీని నిర్లక్ష్యం చేసినా, కూటమి ప్రభుత్వం మాత్రం ఆర్టీసీతో కలిసి నూతన ఆలోచనలతో ముందుకు సాగుతుందన్నారు. త్వరలోనే రోడ్ల మరమ్మతులు కూడా పూర్తి చేయనున్నట్లు చెప్పారు. మంత్రి లోకేష్ హామీ మేరకు తెనాలి మంగళగిరి రహదారి విస్తరణ పనులు చేపట్టనున్నట్లు చెప్పారు. సురక్షితమైన ప్రయాణానికి ఆర్టీసీ చిరునామాగా ఉందని దాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అదనపు సర్వీసులు కూడా డిపో నుంచి ప్రారంభమవుతాయన్నారు. డిపో మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రస్తుతం కొత్తగా వచ్చిన ఆరు బస్సులలో ఏసీ బస్సులు రెండు హైదరాబాదుకు, డిపో నుంచి పుల్లలచెరువుకు రెండు ఎక్స్‌ప్రెస్ సర్వీసులు, చెరుకుపల్లికి ఒక పల్లె వెలుగు, విజయవాడకు అల్ట్రా డీలక్స్ బస్సును కేటాయించినట్లు చెప్పారు. కార్యక్రమంలో డిపో సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి, డిపో సిబ్బంది

పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలపై కలెక్టర్ సమీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో 'పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల'లో భాగంగా అక్టోబరు 14 నుంచి 20వ తేదీ వరకు ఉపాధి హామీ పథకంలో మంజూరు చేసిన పనుల శంఖుస్థాపన కార్యక్రమాలు నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాల నిర్వహణపై ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, ఏపీఓ లతో వీడియో కాన్ఫ‌రెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల్లో మంజూరు చేసిన పనులను సంక్రాంతి పండుగ నాటికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్‌కల్యాణ్ సూచించారన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే జిల్లాలోని 114 గ్రామాల్లో ఉపాధి హామీ పథకం క్రింద రూ.13.93 కోట్లతో రహదారులు, డ్రైయిన్ల ఏర్పాటు, అభివృద్ధికి సంబంధించి 160 పనులకు పరిపాలన ఉత్తర్వులను మంజూరు చేయటం జరిగిందన్నారు. అన్ని మండలాల్లో మంజూరు చేసిన పనుల ప్రారంభించేలా జెడ్పీ సీఈఓ, డ్వామా, డీపీఓ, పంచాయితీరాజ్ ఎస్ఈ, డీఆర్డీఏ అధికారులు సమన్వయంతో పకడ్బంది ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు. పనుల వివరాలు తెలియజేస్తూ గ్రామంలోని ముఖ్య కూడళ్ళలో సిటిజన్ ఇన్ఫర్మేషన్ బోర్డుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రారంభించిన పనులు వేగవంతంగా జరిగేలా జిల్లా, మండలస్థాయి, క్షేత్రస్థాయి ఉద్యోగులు నిరంతరం పర్యవేక్షిస్తూ సంక్రాంతి పండుగ నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో జరుగుతున్న పనుల శంఖుస్థాపనపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేలా ప్రచార సాధనాలు, సామాజిక మాధ్యమాలు, దండోరా ద్వారా విస్తృతస్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు. పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పంచాయితీరాజ్ యాప్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో జెడ్పీ సిఇఒ జ్యోతిబసు, డ్వామా పీడీ శంకర్, డీపీఓ సాయికుమార్ పాల్గొన్నారు

నేడు పోస్టాఫీసుల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపు

ప్రజాశక్తి-గుంటూరు

తపాలా వారోత్సవాల సందర్భంగా గురు వారం ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు నిర్వహిస్తున్నట్లు తపాలా శాఖ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్ కార్డులో మార్పులు, ఫోన్ నెంబర్ లింక్ చేసుకోవచ్చున్నారు. నూతన ఆధార్ కార్డు నమోదును ఉచితంగా చేయనున్నామని తెలిపారు. ఈ సేవలను అక్టోబర్ 10న జిల్లాలోని పొన్నెకల్లు, వరగాని, కురగల్లు పోస్టాఫీసుల్లో పొందవచ్చని, వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు.

ఎస్‌బిఐ ఖాతాదారులకు అవగాహన

ప్రజాశక్తి - మేడికొండూరు

ప్రతి ఒక్క పౌరుడు ఎస్‌బిఐలో బ్యాంకు ఖాతా కలిగి ఉండాలని లాంప్ సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ పాల్ అన్నారు. మండల పరిధిలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో ఖాతాదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపిడిఒ టి.చందన మాట్లాడుతూ నేటి సమాజంలో ఆర్థిక అక్షరాస్యత అనేది అభివృద్ధికి పునాది అన్నారు. సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి సాధనకై భారతీయ రిజర్వ్ బ్యాంక్ రూపొందించిన నిబంధనల మేరకు ప్రతి ఒక్క పౌరుడు బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని, సక్రమ లావాదేవీలు నిర్వహించట ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. మండల ఏపిఎం విజయభారతి మాట్లాడుతూ బ్యాంకు నుంచి రుణాలు పొందటం మరియు చెల్లింపులు గురించి అవ గాహన కల్పిస్తూ బ్యాంకు నుంచి రుణాలు పొందటం తిరిగి వాటిని చెల్లించే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో కె.వెంకటేశ్వరరావు,షేక్ బాజీ,. రిసోర్స్ పర్సన్ మంగయ్య , విజయభాస్కర్,యానిమేటర్స్, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఎస్‌బిఐ ఖాతాదారులు

మంగళగిరిలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు

ప్రజాశక్తి - మంగళగిరి

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణంలో గౌతమ బుద్ధ రోడ్డులోని మైదానంలో బుధవారం నుంచి 12వ తేదీ వరకు ఫ్రైడ్ ఆఫ్ మంగళగిరి పేరుతో రాష్ట్ర స్థాయి పురుషులు, మహిళల కబడ్డీ పోటీలను ప్రారంభించారు. పోటీలకు సంబంధించిన జట్టు సభ్యుల వివరాలను డ్రా తీసి వివరాలను టిడిపి నాయకులు వెల్లడించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు టి షర్టులను అందజేశారు. రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో మంత్రి నారా లోకేష్ వివిధ రకాల టోర్నమెంట్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 13 పురుషుల జట్లు, 13 మహిళ జట్లు లీగ్‌లో పాల్గొంటున్నట్లు తెలిపారు. విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు వరుసగా రూ.లక్ష, రూ 75వేలు, రూ.50వేలు అందజేస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, పట్టణ ప్రధాన షేక్ రియాజ్, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పడవల మహేష్, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, స్పోన్సర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు టీ షర్టులను అందజేస్తున్న నాయకులు

మురుగు నీటితో ఇబ్బందులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని కొలనుకొండ, వడ్డేశ్వరం సరిహద్దు ప్రాంతంలో పరిసరాలలో వ్యర్థపు నీరు రోడ్డుపై మురికి కూపంగా మారింది. దీంతో దుర్గంధం వెదజల్లుతున్నా పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పక్కనే ప్రైవేట్ స్కూలు ఉన్నప్పటికీ ఎవరూ పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. రోజూ వందలాది వాహనాలు ప్రయాణం చేసే రోడ్డులో ఇలా వ్యర్థపునీరు నిల్వవుంటే వ్యాధులు ప్రబలే అవకాశం లేకపోలేదు. ఇదే ప్రాంతంలో గత రెండు సంవత్సరాలుగా వ్యర్థపు మురుగునీరు, ప్రధాన రహదారిపై ప్రవహిస్తూనే ఉంది. దీని కొద్దిపాటి దూరంలో కూరపాటి స్కూల్ ఉంటోంది.. విద్యార్థిని, విద్యార్థులు ఇదే రోడ్డుపై నుండి స్కూలుకు వెళ్లాల్సిన పరిస్థితి. వ్యర్థపు మురుగునీరు దుర్గంధం వెదజల్లుతున్న, దోమలు అధికంగా ప్రబలి, ప్రజలు ఇబ్బందులు పడుతున్న, ఏ ఒక్క సచివాలయ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు వాపోతున్నారు. కనీసం మురుగునీరు ప్రవహించే చోట బ్లీచింగ్ చేయకపోవడం సచివాలయ అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుంది. ప్రాంతంలో ఉన్న ప్రయాణం చేయాలంటే ముక్కు మూసుకొని మరి రోడ్డు దాటాల్సిందే. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు రోడ్డు మలుపు తిరిగే ప్రాంతం అయినందున, వాహనాలు అదుపుతప్పి, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి దాపురిస్తోంది. అంతేకాకుండా చిట్టి, పొట్టి చిన్నారులు విద్యను అభ్యసించే స్కూలు వద్ద మురుగునీరు ఈ విధంగా ఉంటే, విద్యార్థులు రోగాల బారిన పడే పరిస్థితి ఏర్పడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు

వరిలో చీడపీడల నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - తెనాలి

వరిలో చీడపీడలను నివారించేందుకు రైతులు అప్రమత్తంగా ఉండి తగు చర్యలు తీసుకోవాలని లాం ఫారం శాస్త్రవేత్త డాక్టర్ సిఎ శ్రీలత అన్నారు. రూరల్ గ్రామం పెదరావూరు రైతు సేవా కేంద్రాలు 1,2 పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి జి ప్రేమ్ సాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డాక్టర్ శ్రీలత మాట్లాడుతూ ప్రస్తుతం వరిలో దోమపోటు అధికంగా ఉందన్నారు. గోధుమ రంగులో నడుంపైన తెల్ల మచ్చలు ఉన్న దోమలు నీటి మట్టానికి పై భాగాన వరి దుబ్బును ఆనుకుని ఉంటాయని, అవి తొలి దశలో రసాన్ని పీల్చడం వల్ల పైరు లేత పసుపు వర్ణానికి మారుతుందన్నారు. దీనికి పిచికారీ చేసే విధానాన్ని ఆమె వివరించారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ పంట 40 నుంచి 80 రోజుల దశ వరకు ఆకు నల్లి ఆకు వెనకవైపు ఈనెల వెంట ఉండి ఆకులో రసాన్ని పీల్చేస్తుందన్నారు. దాని నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, మందుల పిచికారి విధానాన్ని వివరించారు. రైతు శిక్షణా కేంద్రం వ్యవసాయాధికారి డాక్టర్ ఎం రాజవంశి పాల్గొని రైతులంతా తమ మొబైల్స్ నుంచి పాడిపంటలు చానల్లో వ్యవసాయ కార్యక్రమాలకు తిలకించాలని సూచించారు.

స్కానింగ్ సెంటర్‌లు నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని జిల్లా ఉప వైద్యాధికారిణి కార్యాలయంలో బుధవారం పిసిపిఎన్డిటి సలహా సంఘం సమావేశం జరిగింది. జిల్లా ఉపవైద్యాధికారిణి డాక్టర్ ఇ అన్నపూర్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ లింగ నిర్ధారణ నేరమని చెప్పారు. దానిని ప్రోత్స హించేవారు కూడా చట్ట ప్రకారం శిక్షార్హులేనని చెప్పారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు కచ్చితంగా నిబంధనలు పాటించాలన్నారు. తరచుగా తనిఖీలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో సలహా సంఘం సభ్యులు డాక్టర్ వినీల్, డాక్టర్ హరిణి, డాక్టర్ సురేష్, సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సునీల్ కుమార్, రెడ్ క్రాస్ ప్రతినిధి ఎం భాను మతి, పి వెంకటేశ్వరరావు, రోటరీ క్లబ్ మంగళగిరి నుంచి శ్రీని వాసరావు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

వాతావరణంలో వచ్చే మార్పుల వలన ప్రస్తుత సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత కూడా పాటించాలని కేఎల్ యు ఎన్ ఎం ఎస్ ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి శ్రీకాంత్ రెడ్డి ప్రజలను కోరారు. మండలంలోని పెద కొండూరు గ్రామంలో బుధవారం ఎన్ఎస్ఎస్ వాలంటీర్లతో కలిసి ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. దోమల బారిన పడకుండా ఉండేందుకు పరిసర ప్రాంతాలలో నీరు నిలవ ఉండకుండా చర్యలు చేపట్టాలని కోరారు. రెండు రోజులకు మించి జ్వరం తగ్గకపోతే వెంటనే సమీప వైద్యశాలకు వెళ్లి వైద్య సహాయం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ నవీన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సిఎం అపాయింట్మెంట్ ఇవ్వాలి

ప్రజాశక్తి - మంగళగిరి

తను రచించిన అన్నదాతలు పుస్తకాన్ని ఆవిష్కరణకు జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలవడానికి అపాయింట్మెంట్ ఇవ్వాలని రచయిత సిద్దెల సురేష్ బుధవారం తెలిపారు. తను రచించిన పుస్తకాన్ని పవన్ కళ్యాణ్ చేతుల మీదగా ఆవిష్కరణ చేయాలని కోరుకుంటున్నాను అని తెలిపారు. అయితే కలవడానికి కూడా అనుమతి ఇవ్వడం లేదని దయచేసి ఇవ్వాలని ఆయన కోరారు. అనేక పర్యాయములు జనసేన పార్టీ రాష్ట్ర కార్యాలయం చుట్టూ తిరుగుతున్నానని తెలిపారు. రాష్ట్ర అన్నదాతలందరికీ శాశ్వత ప్రయోజనం కలిగే విధంగా రచన చేశానని చెప్పారు.

వర్సిటీలో 10 సైన్స్ కోర్సులకు యుజిసి అనుమతి

దూర విద్య విద్యార్థులకు శుభవార్త - 31 నుండి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఎపిలో రాజధాని వర్సిటీగా విరాజిల్లుతున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. సైన్స్ కోర్సులు చదవాలని ఆకాంక్షతో ఉన్న ఉద్యోగులు, గృహిణులు, విద్యా ర్థులకు సువర్ణ అవకాశం లభించింది. విద్యాభివృద్ధికి అనుగుణంగా వర్సిటీ యాజమాన్యం తగు ప్రయత్నాలు చేపట్టింది. యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి), పరిధిలో డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో (డెబ్)కు సైన్స్ కోర్సుల కొనసాగింపు కోసం దరఖాస్తులు అందించారు. పరిశీలించిన డెబ్ తాజాగా 2024-2025 విద్యా సంవత్సరానికి గాను 10 సైన్స్ కోర్సులకు అనుమతించారు. ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సైన్స్, సైకాలజీ, స్టాటిస్టిక్స్, మ్యాథమెటిక్స్, మైక్రో బయాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, జువాలజీ, బోటనీ కోర్సులకు అనుమతులు లభించాయని దూర విద్య కేంద్రం సంచాలకులు ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. సైన్స్ కోర్సులు పూర్తి చేయాలనుకున్న వారికి ఇది సదవకాశమని తెలిపారు. పది కోర్సులకు దరఖాస్తు చేసుకోగా అన్ని కోర్సులకు అనుమతి లభించడం సంతోషమని తెలిపారు. ఈనెల 31వ తేదీలోగా దరఖాస్తులను అందజేయవచ్చని వెల్లడించారు. ఈ సందర్భంగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు, రెక్టార్ ఆచార్య రత్నశిలామణి, రిజిస్ట్రార్ ఆచార్య జి సింహాచలం, దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య రామచంద్రన్, ఓ ఎస్ డి ఆచార్య ఆర్ వి ఎస్ ఎస్ ఎన్ రవికుమార్ లు డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరోకు కృతజ్ఞతలు తెలిపారు. సైన్స్ కోర్సుల అనుమతి కోసం కృషిచేసిన దూర విద్య కేంద్ర డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు, సిబ్బందిని వారు అభినందించారు.

ఉత్సావాల్లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

విజ్ఞాన్స్‌లో ఘనంగా దాండియా ఉత్సవాలు

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్ యూనివర్సిటీలో దసరా పండుగ పురస్కరించుకుని విద్యార్థులు దాండియా, బతుకమ్మ, గర్బా సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నలుగురిలో కలవలేకపోతున్నామకునే విద్యార్థులకు నవరాత్రుల్లో చేసే దాండియా, నృత్యాలు కొత్త ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. స్నేహితులు, బంధువులతో కలిసి నృత్యం చేయడం, సంతోషంగా గడపడం వంటివన్నీ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయన్నారు. మీరు ఎంచుకున్న నృత్యం ఏరూపంలో ఉన్నా అందరితో కలిసి ఆడుతూ, పాడుతూ ఉంటే మీలోనూ బృందస్ఫూర్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులందరూ సంస్కృతి, సంప్ర దాయాలను ఇదే విధంగా కొనసాగించాలన్నారు. ఆడపిల్లలు చల్లంగ బతకాలని కోరుతూ బతుకమ్మ పండుగకు ఆడపడుచులు ఊపిరిపోశారని విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు పాల్గొన్నారు.

పిఎం స్వానిధి ద్వారా వీధి వ్యాపారులకు చేయూత

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న తేజ్ భరత్

ప్రధానమంత్రి స్వానిధి ద్వారా చిరు వ్యాపారులకు ఆర్థిక చేయూత అందుతుందని, గుంటూరు నగరంలోని వీధి వ్యాపారులను స్వానిధి వెబ్‌సైట్‌లో నమోదు చేయించాలని ఏపి మెప్మా మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్ ఆర్.పి.లు, సిఎంఎంలను ఆదేశించారు. బుధవారం స్వానిధి సే సమృద్ధి వారోత్సవాల్లో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో వీధి వ్యాపారులు, ఆర్‌పిలతో జరిగిన సమావేశంలో మెప్మా మిషన్ డైరెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్.తేజ్‌భరత్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు కేంద్రప్రభుత్వం పిఎం స్వానిధి అమలు చేస్తుందని, స్వానిధిలో వీధి వ్యాపారులను నమోదు చేయడం ద్వారా వారికి 8 రకాల సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఆర్.పి.లు తమ పరిధిలోని వీధి వ్యాపారులకు పథకంపై అవగాహన కల్పించి, ఈనెల 7 నుండి 12 వరకు జరుగుతున్న వారోత్సవాల్లో నమోదు చేయించాలని ఆదేశించారు. వీధి వ్యాపారులు తగిన డాక్యుమెంట్స్‌తో స్వానిధిలో నమోదు కావడం ద్వారా వారికి తొలుత రూ.10 వేలు, సక్రమంగా చెల్లిస్తే తిరిగి రూ.20 వేలు, ఆ తర్వాత రూ.50 వేలు కూడా అతి తక్కువ వడ్డీ రేటుకి రుణాలను బ్యాంక్‌లు అందిస్తాయని తెలిపారు. అలాగే డిజిటల్ పేమెంట్స్ ప్రోత్సహించడం ద్వారా ప్రతి నెల రూ.100ల వరకు క్యాష్‌బ్యాక్ వస్తుందన్నారు. కనుక పేదలుగా ఉండే వీధి వ్యాపారులను, వారి కుంటుంబ సభ్యులను స్వానిధి వెబ్‌సైట్‌లో నమోదు చేసి వారికి ఆర్థిక భరోసా కల్పించడానికి మెప్మా సిబ్బంది ప్రత్యేక దష్టి సారించాలన్నారు. జిఎంసి పరిధిలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపితే తగిన తోడ్పాటు అందిస్తామన్నారు. సమావేశంలో మెప్మా పీడీ టివి విజయలక్ష్మీ, జిఎంసి డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, డిప్యూటీ మేయర్ షేక్.సజిలా, ఉపాసెల్ పిఓ బాలాజీబాష, సిడిపిఓ కష్ణవేణి, బ్యాంక్ మేనేజర్లు, ఆర్‌పిలు, సిఎంఎంలు, సిఓలు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

జిల్లాలో జాతీయ స్థాయి పర్యవేక్షణ బృందం పర్యటన

ప్రజాశక్తి-గుంటూరు

కలెక్టర్‌ను కలిసిన బృంద సభ్యులు

కేంద్ర ప్రభుత్వం పంచాయ తీరాజ్ మంత్రిత్వ శాఖ ద్వారా అమలు చేసిన కార్యక్రమాలకు సంబంధించిన సాధారణ పర్యవేక్షణ 2024-2025 సంవత్సరానికి (దశ-1) నిర్వహించటానికి ఎపికి నియమితులైన జాతీయస్థాయి పర్యవేక్షకులు బుధవారం జిల్లాకు విచ్చేశారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలలో క్షేత్ర పర్యటనలు చేపట్టటంలో భాగంగా గుంటూరు జిల్లాకు కేటాయించబడిన ప్రిన్సిపల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ సూర్యకాంత ప్రధాన్, ప్రోగ్రామ్ ఎగ్జిక్యూటివ్ అశోక్ కుమార్ సాహూ జిల్లా కలెక్టర్‌ను కలిశారు. అనంతరం కలెక్టర్, డిఆర్‌డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశమయ్యారు. అక్టోబర్ 9 నుండి 16వ తేదీ వరకూ గుంటూరు జిల్లా పరిధిలోని మేడికొండూరు, పెదకాకాని, పెదనందిపాడు, ఫిరంగిపురం మండల పరిధిలోని 10 గ్రామ పంచాయతీలైన మేడికొండూరు, మంగళగిరిపాడు, పెదకాకాని, తంగెళ్ళమూడి, అగతవరప్పాడు, పుసులూరు, పెదనందిపాడు, రేపూడి, మేరికపూడి, శిరంగిపాలెంలలో పర్య వేక్షించనున్నట్లు అధికారులు తెలిపారు. నిర్ణయించిన గ్రామ పంచాయతీలలో పర్యటించి గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం ద్వారా అమలవుతున్న వివిధ కార్యక్రమాలకు చెందిన లబ్దిదారులతో మాట్లాడతారు. రికార్డులు తనిఖీ చేయనున్నారు.

అంబటి మురళీపై చర్యలు తీసుకోవాలి : ధూళిపాళ్ల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పొన్నూరు వైసిపి నాయకుడు అంబటి మురళీకి చెందిన గ్రీన్ గ్రేస్ అపార్టుమెంట్స్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగిందని టిడిపి ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర ఆరోపించారు. గుంటూరులో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్పొరేషన్ అధికారులతో పాటు వివిధ శాఖల అధికారుల అవినీతి అక్రమాల వల్లే నిబంధనలను ఉల్లఘించి నిర్మాణాలను కొనసాగించారని అన్నారు. చివరికి రైల్వే అధికారులు కూడా నిబంధనలను పట్టించుకోవడం లేదన్నారు. రైల్లే ట్రాక్ పక్కన గుడిసెలు వేస్తే వెంటనే తొలగించే అధికారులు ప్రధాన లైన్ పక్కనే భారీగా అపార్టుమెంట్స్ నిర్మిస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అధికారులపై చర్యలు తీసుకోవలని కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాస్తే సరిపోదని నిర్మాణ దారుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పొల్యూషన్ కంట్రోలు బోర్డు అధికారులు నోటీసులు ఇచ్చి వదిలివేస్తే సరిపోదన్నారు.

సత్తెనపల్లి కోర్టులో లొంగిపోయిన అప్పిరెడ్డి

రాజధాని మహిళలపై దాడి కేసులో బెయిలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మూడు రాజధానులకు వ్యతిరేకంగా ఉద్యమం చేస్తున్న మహిళలపై అమరావతి వద్ద దాడి చేసి దురుసుగా ప్రవర్తించారన్న అభియోగంపై ఎంఎల్‌సి లేళ్ల అప్పిరెడ్డి, మాజీ ఎంపి నందిగం సురేష్‌తో సహా పలువురు వైసిపి నాయకులపై 2020 ఫిబ్రవరిలో అమరావతి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు అయింది. సెక్షన్ 323,354,506,509 తదితర సెక్షన్లతో నందిగం సురేష్ ,లేళ్ళ అప్పిరెడ్డి తో మరికొందరు ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. అప్పట్లో వైసిపి అధికారంలో ఉండటంతో ఈ కేసులో ఎవరిని అరెస్టు చేయలేదు. దీంతో ఈకేసులో తనను అరెస్టు చేసే అవకాశం ఉండటంతో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి సత్తెనపల్లి కోర్టులో బుధవారం లొంగిపోయారు. ఈమేరకు సత్తెనపల్లి కోర్టు అప్పిరెడ్డికి బెయిల్ మంజూరు చేసింది. మంగళగిరి టిడిపి కార్యాలయంపై దాడి ఘటనలో అరెస్టు అయి జైలులో ఉన్న నందిగం సురేష్ ఈ కేసులో బెయిల్ పొంది బయటకు రాగానే ఉద్దండ్రాయునిపాలెంలో గతంలో జరిగిన ఒక హత్య కేసులో సురేష్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో అప్పిరెడ్డి ముందస్తుగా లొంగిపోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. మహిళలపై దాడి కేసులో సురేష్ కూడా నిందితుడుగా ఉన్నారు. ప్రస్తుతం హత్య కేసులో నిందితుడుగా జైలులో ఉన్న ఆయనను మళ్లీ బెయిల్‌పై విడుదల కాగానే ఈ కేసులో అరెస్టు చేసే అవకాశం ఉందని వైసిపి వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

బ్యాంకుల్లో నిధుల గోల్‌మాల్‌పై సిఐడి దర్యాప్తు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చిలకలూరిపేట, నరసరావుపేట ఐసిఐసిఐ బ్యాంకుల్లో జరిగిన ఆర్థిక అవకతవకలపై ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు సిఐడి అదనపు డిజి రవిశంకర్ అయ్యన్నార్ విచారణకు ఉత్తర్వులు ఇచ్చినట్టు బుధవారం తెలిపారు. చిలకలూరి పేట ఐసిఐసిఐ బ్యాంకుని సందర్శించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సిఐడి అదనపు డిజికి ఫోన్ చేసి ఈ ఘటనపై విచారణ చేయాలని కోరగా ఇప్పటికే నిర్ణయం తీసుకున్నామని త్వరలో విచారణ చేస్తామని తెలిపారు. అంతేగాక బాధ్యులు దేశం విడిచి పారి పోకుండా లుక్ అవుట్ నోటీసులు కూడా జారీ చేస్తున్నట్టు అయ్యన్నార్ తెలిపారు. చిలకలూరిపేట, నరస రావుపేట, ఐసిఐసిఐ బ్యాంకు లో నిధుల గోల్ మాల్ వ్యవహారంపై గత కొంత కాలంగా ఖాతాదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారీ మొత్తంలో నిధులు దారిమళ్లినట్టు ప్రాథమిక విచారణలో వెల్లడి కావడంతో ప్రభుత్వం సిఐడి విచారణకు ఆదేశించింది.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయండి

మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్ కోరారు. బుధవారం అరండల్‌పేటలోని తన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డొక్కా మణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి స్వేచ్ఛనిచ్చిందని తెలిపారు. వర్గీకరణ అంశం ముప్పై ఏళ్ళుగా పెండింగ్ లో ఉందన్నారు. గత ప్రభుత్వం కుల గణన చేసి కూడా వివరాలు ప్రజలకు వెల్లడించలేదని విమర్శించారు. రాష్ట్రంలో ఎస్సీ కులాల జనాభా 86 లక్షలు ఉన్నారని అందులో మాల సామాజిక వర్గం ప్రజలు 44 లక్షలు ఉన్నారని వర్గీకరణ అమలు జరిగితే జనాభా దామాషా ప్రకారం వారికే అధిక ప్రయోజనం రిజర్వేషన్ల రూపంలో జరుగుతుందని వివరించారు. ఈనెల 11న మాదిగ సంఘాలన్నీ వర్గీకరణ అమలు చేయాలని దుర్గా మాత పూజలు చేయనున్నాయని ఆయన ప్రకటించారు. వర్గీకరణ అంశం పై ఒక్క వైసిపి తప్ప అన్ని రాజకీయ పార్టీలు మద్దతునిస్తున్నాయని స్పష్టం చేశారు. గోడ మీద పిల్లి వాటంలా వైసిపి వ్యవహరిస్తూ ఎస్సీ ఉప కులాల మధ్య మనస్పర్ధలకు అవకాశమిస్తుందన్నారు. వర్గీకరణ అమలు కోసం త్వరలో రాష్ట్రగవర్నర్ , మంత్రులు, అన్ని రాజకీయ పార్టీలను కలుస్తామని తెలిపారు.అంతేకాక రాష్ట్ర వ్యాప్తంగా అఖిల పక్ష సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఎస్సీ కులాల జనాభా లెక్కలు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు మా దగ్గర కూడా సిద్ధంగా ఉన్నాయన్నారు.

సమర సాహితీవేత్త సోమసుందర్

వజ్రాయుధం కవితా సంపుటి ఆవిష్కరణలో పెనుగొండ

ప్రజాశక్తి-గుంటూరు

వజ్రాయుధం కవితా సంపుటి ఆవిష్కరిస్తున్న పెనుగొండ లక్ష్మీనారాయణ తదితరులు

తెలుగు సాహిత్యంలో చిరస్మరణీయపాత్ర పోషించిన అమర సాహితీవేత్త ఆవంత్స సోమసుందర్ అని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ అన్నారు. సోమసుందర్ జయంతిని పురస్కరించుకొని బుధవారం స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన సభలో నవచేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన వజ్రాయుధం కవితా సంపుటిని పెనుగొండ ఆవిష్కరించారు. వజ్రాయుధం కవితా సంపుటి 1949 మేలో వెలువడగా 1950 ఫిబ్రవరిలో మద్రాసు ప్రభుత్వం నిషేధించిందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనను హెచ్చరించి తెలంగాణ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఆ గ్రంథం తెలుగు సాహిత్య చరిత్రలో నిరంతరాయంగా వెలుగొందుతూనే ఉంటుందన్నారు. అభ్యుదయ రచయితల సంఘంలో అభ్యుదయ సాహిత్య ఉద్యమంలో సోమసుందర్ జీవితాంతం అవిశ్రాంత కృషి చేశారని కొనియాడారు. తెలుగు నవలా సాహిత్యంలో సంచలనం సృష్టించిన డాక్టర్ వాసిరెడ్డి సీతాదేవి రచన 'మట్టి మనిషి 'ని గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి భవాని ఆవిష్కరించారు. నాలుగు భారతీయ భాషల్లోకి అనువాదమై ఎంతో ప్రసిద్ధి చెందిన ఈ నవల తెలుగునాట రైతాంగ జీవన స్థితిగతులను ఎంతో మానవీయంగా రచించిందని భవానీ కొనియాడారు. అరసం జిల్లా శాఖ ఈ తరం కోసం కథాస్రవంతి శీర్షికన ప్రచురించిన వాసిరెడ్డి నారాయణ కథాసంపుటిని సాహితీ విమర్శకులు ప్రొఫెసర్ సిహెచ్.సుశీలమ్మ ఆవిష్కరించారు. సభకు అరసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్ అధ్యక్షత వహించగా, జిల్లా కార్యవర్గ సభ్యులు దర్శి శేషారావు, దాసరి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.